అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :18 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం- 19 -అక్టోంబర్- 2025

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి

ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్

భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య




పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ అన్నారు. మిగతా..2లో

## అమర్నాథ్ గారూ... ఆవేశం వద్దు, గుడ్డే ముద్దు

మంత్రి లోకేశ్ పై అమర్‌నాథ్ వ్యాఖ్యలకు టీడీపీ గట్టి కౌంటర్

ప్రతిదీ జగన్ పెట్టిన గుడ్డే అంటే పగిలిపోతుందని గోరంట్ల హెచ్చరిక

తాను మాట్లాడితే లోకేశ్ ఉరేసుకుంటారని అమర్‌నాథ్ సంచలన వ్యాఖ్యలు

గూగుల్ డేటా సెంటర్‌పై ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత ముదురుతోంది. వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ను ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఘాటుగా స్పందించారు. "పదే పదే జగన్ పెట్టిన గుడ్డే అంటే గుడ్డు పగిలిపోతుంది" అంటూ అమర్‌నాథ్‌కు ఆయన గట్టి హెచ్చరిక జారీ చేశారు. లోకేశ్ గారు చెప్పినట్టు... మీకు, జగన్‌కు సబ్జెక్ట్ తెలియదు, మిగతా..2లో

## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం



- రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామన్న నారాయణ
- సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి రూ. 8 వేల కోట్ల నష్టం వస్తోందన్న వెల్లడి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ

అమరావతి : రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి తమ కూటమి ప్రభుత్వం మిగతా..2లో

## కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

### ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కడప దర్గా పీఠాధిపతి

- అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం
- వచ్చే నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఉర్సు వేడుకలు
- సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రతినిధుల బృందం
- పీఠాధిపతి వెంట దర్గా మేనేజర్, ఇతర ముఖ్యులు





అమరావతి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కడప అమీన్ పీర్ దర్గాలో జరగనున్న వార్షిక ఉర్సు మహోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ నేడు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఉర్సు వేడుకల ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందజేశారు. వచ్చే నెల (నవంబర్) 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఏటా జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పీఠాధిపతి వెంట దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు మంత్రి లోకేష్..



- ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు.
- ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని
- లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.

## బెంగళూరు రోడ్లపై కిరణ్ మజుందార్ షా పోస్టు.. స్పందించిన డీకే శివకుమార్



- మజుందార్ షా రహదారులను అభివృద్ధి చేయాలనుకుంటే సహకరిస్తామన్న డీకే
- ఆమె అడిగితే గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయిస్తామని వ్యాఖ్య
- బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని వెల్లడి

## డోస్ పెంచిన ట్రంప్.. 9వ యుద్ధాన్ని ఆపడానికి రెడీ..

- పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య యుద్ధం ఆపటం తనకు చాలా సులువైన పని అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.
- ఇప్పటి వరకు తాను 8 దేశాల మధ్య యుద్ధం ఆపానని, ఆ రెండు దేశాల మధ్య యుద్ధం తొమ్మిదవది అవుతుందని వెల్లడించారు.



ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డోస్ పెంచారు. దేశాల మధ్య యుద్ధాలు ఆపటంలో తనకు తానే సాటి అని నొక్కి వక్కాణిస్తున్నారు. యుద్ధాలు ఆపటం అంటే తనకు మహా ఇష్టం అని అంటున్నారు. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య యుద్ధం ఆపటం తనకు చాలా సులభమని చెబుతున్నారు. శుక్రవారం వైట్ హౌస్‌లో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. 'నేను ఇప్పటి వరకు ఎనిమిది యుద్ధాలను ఆపాను. మిగతా..2లో

## సరైన సమయంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం

- లద్ధాఖ్ ప్రజల డిమాండ్లకు మంచి పరిష్కారం కూడా లభిస్తుంది
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి
- "ఆర్టికల్? 370 రద్దు తరువాత, ఉగ్రవాద ప్రభావిత జమ్మూకశ్మీర్ మంచి మలుపు తీసుకుంది.



ఢిల్లీ : జమ్మూకశ్మీర్‌కు తగిన సమయంలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. లద్దాఖ్? కేంద్రపాలిత ప్రాంత ప్రజలు లేవనెత్తిన డిమాండ్లకు మంచి పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్? షా, జమ్మూకశ్మీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఆర్టికల్? 370 రద్దు తరువాత, ఉగ్రవాద ప్రభావిత జమ్మూకశ్మీర్ మంచి మలుపు తీసుకుంది. గత తొమ్మిది నెలల్లో ఒక్క స్థానిక వ్యక్తి కూడా ఉగ్రవాద గ్రూప్?లో చేరలేదు. 1990ల నుంచి వేర్పాటువాదం చెలరేగుతూ ఉన్న జమ్మూకశ్మీర్?లో చూసిన గుణాత్మక మార్పు ఇది.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు..



- టీచర్ల కోసం కవిత కొత్త సంఘం
- ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీ అమలు చేయాలన్న కవిత
- రిటైర్డు ఉద్యోగులకు ప్రయోజనాలకు ప్రయోజనాలు అందకపోవడంపై ఆగ్రహం

## ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు!

రాష్ట్రవ్యాప్తంగా జల్‌జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం....

పక్కా ప్రణాళికలతో జల్ జీవన్ మిషన్ పనులు..

ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందికి మొట్టమొదటిసారిగా శిక్షణ

డిప్యూటీ సీఎం పవన్ చొరవతో గడువు పొడిగించిన కేంద్రం



అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా జల్‌జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముం దుకెళ్తోంది. ఈ పనుల వేగవంతానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. సిబ్బంది సామర్థ్యాల పెంపు, నీటి నాణ్యత, శుద్ధి, సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిలో అంతర్గత సామర్థ్యాలు పెంచేలా క్షేత్రస్థాయిలో చిన్న ఉద్యోగి నుంచి రాష్ట్రస్థాయిలోని

## కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య.. ఆదుకుంటానన్న కేటీఆర్



- బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను కలిసిన పద్మశ్రీ దర్శనం మొగులయ్య
- కంటి చూపు సమస్య.. వైద్యానికి కేటీఆర్ పూర్తి భరోసా
- హయత్‌నగర్ ఇంటి స్థలం వివాదంపై రంగారెడ్డి కలెక్టర్‌కు ఫోన్

అక్షర విజేత



మొదటి పేజి తరువాయి

# ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు!

ఉన్నత ఇంజనీర్ వరకు శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం జల్‌జీవన్ మిషన్ లక్ష్యాలను దెబ్బతీస్తే...పవన్‌కల్యాణ్ కృషి, ప్రణాళిక జల్‌జీవన్ మిషన్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. గత ప్రభుత్వ ధోరణి కారణంగా నిధులు మురిగిపోయే పరిస్థితి తలెత్తగా...సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభ్యర్థనలతో కేంద్రం జల్‌జీవన్ మిషన్ పథకం నిర్దేశిత గడువును నాలుగేళ్లపాటు పొడిగించింది. ఈ ఏడాది ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లతో పనులు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కోటి మంది దాహార్తి తీరుతుంది. దీంతో రానున్న 30 ఏళ్ల కాలానికి, 1.21 కోట్ల మందికి రక్షిత తాగునీరు ఇవ్వాలన్న సంకల్పం నెరవేర నుంది.

### ప్రకాశం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు..

ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగునీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా జల్‌జీవన్ మిషన్ పథకం కింద జూలై 4వ తేదీ రూ. 1,290 కోట్లతో మెగా ప్రాజెక్టుకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందిపడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలు ఈ ప్రాజెక్టుతో తీరుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రకాశం జిల్లాలో ఇంత పెద్ద తాగునీటి ప్రాజెక్టును ప్రారంభించలేదు. అలాగే, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లోనూ తాగునీటి సరఫరా మెగా ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి ప్రాజెక్టును పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మొట్టమొదటసారిగా సిబ్బందికి నీటి భద్రత, నాణ్యత పెంపు, సుస్థిర నిర్వహణ, వ్యర్థ జలాల పునర్వినియోగం, క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఎస్ఈ, ఈఈ స్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయిలో డిప్యూటీ ఎంపీడీఓలు, ఏఈ స్థాయి వరకు సుమారు 1400 మందికి శిక్షణ పూర్తి చేశా రు. గ్రామస్థాయి సిబ్బందికి నవంబరు, డిసెంబరుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీటి సరఫరాకు సాంకేతిక వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు. రోజుకు ప్రతివ్యక్తికి 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలన్న ప్రధాని సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ జల్‌జీవన్ మిషన్ పనులను ముందుకు తీసుకెళ్తున్నారు.

# ఆస్ట్రేలియా పర్యటనకు మంత్రి లోకేష్..

అమరావతి, అక్టోబర్ 18: ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు మంత్రి. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. రేపటి (ఆదివారం) నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో మంత్రి లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ మేరకు ఎస్‌వీపీలో భాగస్వామ్యం కావాలని ఆహ్వాన లేఖలో పేర్కొంది. ఈ క్రమంలో రేపటి నుంచి ఈనెల 24 వరకు ఆ దేశానికి వెళ్లి మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. మరోవైపు విశాఖ వేదికగా వచ్చే నెల (నవంబర్) 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగనుంది. ఈ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సిడ్నీ, మెల్‌బోర్న్‌లలో మంత్రి లోకేష్ రోడ్ షోలను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

# ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి మంత్రి నారాయణ 'స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్లే అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఆయన విమర్శించారు. స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా ఒక ప్రత్యేక థీమ్‌తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గాలి కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వల్ల ప్రజలు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. 'సూపర్ జీఎస్టీ' విధానంలో భాగంగా, సోలార్ విద్యుత్‌పై జీఎస్టీని భారీగా తగ్గించామని మంత్రి వివరించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ. 8 వేల కోట్ల నష్టం వాటిల్లుతున్నా, కేవలం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఈ భారాన్ని మోస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్' అవగాహన ర్యాలీని కూడా ఆయన ప్రారంభించారు.

## బెంగళూరు రోడ్లపై కిరణ్ మజుందార్ షా పోస్టు..
# స్పందించిన డీకే శివకుమార్

బెంగళూరు నగర రోడ్లపై ఇటీవల వ్యాఖ్యలు చేసిన బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షాకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కౌంటర్ ఇచ్చారు. మజుందార్ షా రహదారులను అభివృద్ధి చేయాలనుకుంటే తాము సహకరిస్తామని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆమె వచ్చి అడిగితే రహదారుల మీద ఉన్న గుంతలను పూడ్చేందుకు నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రహదారుల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఇటీవల బయోకాన్ పార్కుకు వచ్చిన ఒక విదేశీ విజిటర్ బెంగళూరు నగరంలోని రోడ్లపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని మజుందార్ షా అన్నారు. ఈ పోస్టు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. బెంగళూరు రోడ్లపై బ్లాక్‌బక్ కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ కూడా గతంలో ఒక పోస్టు పెట్టారు. పారిశ్రామికవేత్తల వరుస పోస్టుల నేపథ్యంలో కాంగ్రెస్ నేత స్పందించారు.

# డోస్ పెంచిన ట్రంప్.. 9వ యుద్ధాన్ని ఆపడానికి రెడీ..

పాకిస్తాన్ - అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య యుద్ధాన్ని ఆపాలని నేను అనుకుంటే అది నాకు చాలా సులభం. ఓ వైపు నాకు దేశాన్ని నడపాల్సిన బాధ్యత ఉంది. కానీ, నాకు యుద్ధాలు ఆపటం అంటే భలే ఇష్టం. రువాండా, కాంగో యుద్ధం కావచ్చు.. ఇండియా, పాకిస్తాన్ యుద్ధం కావచ్చు. నేను యుద్ధాన్ని ఆపిన ప్రతీ సారి 'మీరు ఇంకో యుద్ధాన్ని ఆపారంటే నోబెల్ బహుమతి వస్తుంది' అని అంటూ ఉన్నారు. కానీ, నాకు మాత్రం నోబెల్ రావటం లేదు. నేను మనుషుల ప్రాణాలు కాపాడటం కోసం యుద్ధాలు ఆపుతున్నాను. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ యుద్ధం మాత్రం తొమ్మిదవది అవుతుంది. యుద్ధం ఆపిన అధ్యక్షుడు ఇప్పటి వరకు ఎవ్వరూ లేరు. జార్జ్ బుష్ ఓ యుద్ధం చేశారు. కానీ, నేను మిలియన్ల మంది జనాల ప్రాణాలు కాపాడాను' అని అన్నారు. ఇండియా, పాకిస్తాన్ యుద్ధం గురించి కేవలం వైట్‌హౌస్‌లో మాత్రమే కాదు.. ఎక్కడికెళ్లినా తప్పకుండా చెబుతున్నారు. ఇండియా మాత్రం ట్రంప్ వ్యాఖ్యల్ని మొదటి నుంచి ఖండిస్తూనే వస్తోంది. ట్రంప్ కారణంగా యుద్ధం ఆపలేదని చెబుతోంది.

# పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

## అమర్నాథ్ గారూ...
# ఆవేశం వద్దు, గుడ్డే ముద్దు

అసలు విషయం తెలియకుండా ఆవేశపడొద్దు... గుడ్డే ముద్దు అని హితవు పలికారు.

### అసలేం జరిగిందంటే...

అంతకుముందు, ఏపీకి గూగుల్ రాక నేపథ్యంలో... టీడీపీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం మొదలైంది. శుక్రవారం మీడియాతో మాట్లాడిన గుడివాడ అమర్‌నాథ్, మంత్రి లోకేశ్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "లోకేశ్ నన్ను గుడ్డు అంటే, నేను పప్పు అంటాను. దీనివల్ల ప్రజలకు ప్రయోజనం ఏంటి?" అని ప్రశ్నించారు. తాను వెటకారంగా మాట్లాడటం మొదలుపెడితే లోకేశ్ ఉరేసుకోవాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకేశ్ ను "ట్రోలింగ్‌లో జాతిపిత" అని అభివర్ణించిన అమర్‌నాథ్, ఆయనకు వర్ధంతికి, జయంతికి కూడా తేడా తెలియదని ఎద్దేవా చేశారు.

### గూగుల్ డేటా సెంటర్‌పై ప్రశ్నల వర్షం

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.8 లక్షల ఉద్యోగాలు వస్తాయంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని అమర్‌నాథ్ తప్పుపట్టారు. ఈ విషయాన్ని గూగుల్ సంస్థతోనే చెప్పించాలని, లేదంటే అధికారికంగా ఒక ప్రెస్ నోట్ విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అది నిజమని తేలితే తామే ప్రభుత్వానికి సన్మానం చేస్తామని అన్నారు. కొన్ని పత్రికల కథనాల ప్రకారం డేటా సెంటర్ వల్ల కేవలం 200 మందికే ఉద్యోగాలు వస్తాయని, దీనికి అవసరమైన నీరు, విద్యుత్, పర్యావరణ అనుమతులపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. తాను కష్టపడి, జగన్ ఆశీస్సులతో ఈ స్థాయికి వచ్చానని, డబ్బులు కట్టి చదువుకోలేదని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు..

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల చెల్లింపు నుంచి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ వరకు పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్తగా ఆవిర్భవించిన 'తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్' ప్రారంభోత్సవం ఈ వ్యాఖ్యలకు వేదికైంది. శనివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులతో కలిసి కవిత ఈ కొత్త ఫెడరేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీచర్లకు ఇప్పటికీ హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనాలు అందకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు నిలిచిపోయాయని, దీపావళి లోపు వాటిని చెల్లించాలని కవిత ప్రభుత్వాన్ని కోరారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని పాటిస్తూ, కేజీబీవీ టీచర్ల జీతాలను పెంచాలని సూచించారు. అదేవిధంగా, గురుకుల టీచర్లపై హాస్టల్ డ్యూటీల భారం వేయకుండా, ప్రత్యేకంగా వార్డెన్లు, కేర్‌టేకర్లను నియమించాలని అన్నారు. న్యూ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ఒలింపిక్ పతకాల గురించి మాట్లాడే ముందు, పాఠశాలల్లో కనీసం పీఈటీ టీచర్లు లేరన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కవిత చురక అంటించారు. పీఈటీలు లేకుండా క్రీడల్లో పతకాలు ఎలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీచర్లు కీలక పాత్ర పోషించారని, కోటి బతుకమ్మ జాతరను విజయవంతం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తిలో ప్రొఫెసర్ జయశంకర్ అందరికీ గురువని, ఆయనే తనకు అత్యంత ఇష్టమైన ఉపాధ్యాయుడని పేర్కొన్నారు. పాత సంఘాలతో కలిసి టీజేటీఎఫ్ ఉపాధ్యాయుల హక్కుల కోసం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# సరైన సమయంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం

మొదటి పేజి తరువాయి

గతంలో పాకిస్థాన్? మన సరిహద్దుల్లోకి వారి ఉగ్రవాదులను పంపాల్సిన అవసరం లేదని భావించేది. పాక్ మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచి, మనకే వ్యతిరేకంగా పనిచేసేలా చేసేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జమ్మూకశ్మీర్ ప్రజలు తాము భారతదేశం మొత్తానికి చెందిన వారమని, దేశం మొత్తం తమదని భావిస్తున్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడింది. ఇప్పటికే పంచాయితీ, మున్సిపల్, శాసనసభ ఎన్నికలు కూడా జరిగాయి. రాజ్యసభ ఎన్నికలు కూడా కొంతకాలం తరువాత జరుగుతాయి."

**- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి**

ప్రమాణ స్వీకారం చేసి ఏడాది గడిచినా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవడంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై కూడా అమిత్ షా స్పందించారు. "అతను (ఒమర్? అబ్దుల్లా) రాజకీయపరమైన ఒత్తిడి వల్ల అలా చెబుతుండవచ్చు. కానీ జమ్మూకశ్మీర్?కు రాష్ట్ర హోదా తగిన సమయంలో పునరుద్ధరించబడుతుంది. అది కూడా అతనితో చర్చల తర్వాతనే జరుగుతుంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.

### కాస్త ఓపికగా ఉండండి!

మరోవైపు లద్దాక్‌లో ఇటీవల జరిగిన ఆందోళనల గురించి అమిత్? షా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం "లేహ్, కార్గిల్? కమిటీలతో చర్చలు" జరుపుతోందని అన్నారు. "ప్రజలు కాస్త ఓపికగా ఉండాలని మేము కోరుతున్నాం. వారి న్యాయమైన డిమాండ్లు అన్నింటికీ మంచి పరిష్కారం లభిస్తుంది" అని పేర్కొన్నారు. లద్దాక్? రాజకీయ, పౌర సమాజాలకు ప్రాతినిధ్యం వహించే లేహ్? అపెక్స్ బాడీ, కార్గిల్? డెమొక్రటిక్? అలయన్స్? సంయుక్త నాయకత్వంను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

### వాంగ్? చుక్ పరిస్థితి ఏమిటి?

కొందరు నిరసనకారులు లేహ్?లోని బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టడం, కొన్ని ఇతర ప్రభుత్వ భవనాలను ధ్వంసం చేయడం లాంటి పనులు చేశారు. వారిని సోనమ్? వాంగ్?చుక్ రెచ్చగొట్టారని పేర్కొంటూ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దీని గురించి కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించగా, "ప్రజల డిమాండ్ల గురించి నేను మాట్లాడగలను. కానీ వ్యక్తి గురించి మాట్లాడలేను. వాంగ్?చుక్? కేసు ప్రస్తుతం కోర్టు ముందు ఉంది. ఆధారాల ఆధారంగా న్యాయస్థానం తగిన నిర్ణయం తీసుకుంటుంది" అని అన్నారు.

### మావోయిస్టులను అంతం చేస్తాం!

"గిరిజన ప్రాంతాలను బలవంతంగా అభివృద్ధికి దూరం చేయడం పాపం" అని అల్ట్రా-వామపక్ష భావజాలాన్ని అమిత్?షా దుయ్యబట్టారు. ప్రభుత్వం మావోయిస్టు తిరుగుబాటును కచ్చితంగా అణచివేస్తుందని స్పష్టం చేశారు. "ప్రధాని మోదీ అధికారంలో ఉన్న 11 ఏళ్లలో మేము కనీసం 600 మావోయిస్టు శిబిరాలను కూల్చేశాం. వాటి ఆర్థిక వనరులను నాశనం చేశాం. వారికి ఆయుధాలు చేరకుండా చేశాం. 2026 డిసెంబర్? 31 నాటికి మావోయిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తాం" అని అమిత్?షా పేర్కొన్నారు.



### త్వరలోనే రాష్ట్ర హోదా వస్తుందని ఆశిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా

జమ్మూకశ్మీర్?కు రాష్ట్ర హోదా తప్పక వస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. "పార్లమెంట్?లో మూడు దశలు ఉన్నాయని చెప్పారు. డీలిమిటేషన్?, ఎన్నికలు, రాష్ట్ర హోదా. మొదటి రెండు పూర్తి అయ్యాయి. ఇక మూడోది కూడా జరుగుతుందని ఆశిస్తున్నాం. అయితే రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం బీజేపీతో పొత్తు పెట్టుకోం. ఎందుకంటే ఇతరులు చేసిన తప్పులను నేను పునరావృతం చేయాలని అనుకోవడం లేదు" అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

## సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు..
# అధికారులకు సీఎం వంత్ హెచ్చరిక

అధికారుల పనితీరులో మార్పు లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలసత్వం వీడాలని అన్నారు. ఎవరికివారు సొంత నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు.

### రిజర్వేషన్లకు మేము అడ్డుపడ్డామా..? బీసీ రిజర్వేషన్లపై వీ.హెచ్ భావోద్వేగం



శనివారం ఉదయం సీఎం నివాసంలో సీఎంవో కార్యదర్శులు, సీఎస్ రామకృష్ణారావుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాలని చెప్పారు. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎంవో అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా ఫైలు ఆగిపోవడానికి, పనులు ఆగిపోవడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఇకపై సీఎస్‌తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలని, తానే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

### 'బీసీ రిజర్వేషన్ల అమలు కావాలంటే అదొక్కటే మార్గం'.. కవిత కీలక వ్యాఖ్యలు

ఏసీ గదుల్లో కూర్చొని పని చేయకుండా, పైరవీలతో సమయం గడుపుతున్న అధికారులను ఉద్దేశించి సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో కూడా అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం లేదు. ఫీల్డ్ విజిట్‌లు చేయాలని పదే పదే చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇలా ఉంటే ప్రజలకు సేవ ఎలా చేస్తారు? అంటూ సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇకపై కంఫర్ట్ జోన్లలో ఉండే అధికారులకు కాకుండా, పనితీరు ఆధారంగా పోస్టింగ్‌లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు.

# కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య.. ఆదుకుంటానన్న కేటీఆర్

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్: పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ కిన్నెర వాద్య కళాకారుడు దర్శనం మొగులయ్యకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఆరోగ్యం, ఇంటి స్థలం సమస్యలతో ఇబ్బంది పడుతున్న మొగులయ్యకు అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈరోజు కేటీఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మొగులయ్య, తన కష్టాలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా మొగులయ్య యోగక్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కొంతకాలంగా తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నానని మొగులయ్య చెప్పడంతో కేటీఆర్ వెంటనే స్పందించారు. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యం అందించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొందరు వ్యక్తులు సృష్టిస్తున్న ఇబ్బందులను మొగులయ్య కేటీఆర్‌కు వివరించారు. వారు కోర్టు కేసులతో వేధిస్తున్నారని, తాను నిర్మించుకున్న చిన్న గదిని సైతం కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన కేటీఆర్, అక్కడికక్కడే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మొగులయ్యకు కేటాయించిన భూమి విషయంలో న్యాయం చేయాలని, ఆయనకు, ఆయన కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని సూచించారు. న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు కూడా పార్టీ తరఫున సహాయం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఒకప్పుడు అడవుల్లో కిన్నెర వాయించుకునే తనను గుర్తించి, ప్రపంచానికి పరిచయం చేసింది నాటి ముఖ్యమంత్రి కేసీఆరే అని మొగులయ్య గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అందించిన ప్రోత్సాహం వల్లే తనకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని, ఆయన చేసిన మేలును ఎప్పటికీ మరువలేనని కృతజ్ఞతలు తెలిపారు.

# యుద్ధ పిపాసులకే నోబెల్!

వెనిజులాకు చెందిన మరియా కొరినా మచాడోకు ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వడం ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ (వర్ధమాన, పేద) దేశాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. లాటిన్ అమెరికాలో చాలామంది ఆమెను శాంతికి ప్రతీకగా కాకబీ సంఘర్షణ, అస్థిరత, సంక్లిష్టమైన గ్లోబల్ రాజకీయాలకు ప్రతినిధిగా చూస్తున్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడటాన్ని శాంతిని నెలకొల్పడంగా నోబెల్ కమిటీ పొరబడి ఆమెకు అత్యున్నత పురస్కారాన్ని ఇచ్చింది. ఒకప్పుడు జరిగిన ఇలాంటి పొరపాట్లే గతంలో నోబెల్ శాంతి పురస్కారం ప్రతిష్టను దెబ్బతీశాయి. వెనిజులాలో జరిగిన అత్యంత హింసాత్మక నిరసనల్లో ఒకటైన గ్వారింబాతో మచాడో రాజకీయ ప్రస్థానం ముడిపడి ఉన్నది. 2017లో జరిగిన ఈ అల్లర్లలో అనేక ప్రభుత్వ భవనాలు దగ్ధమయ్యాయి. పలువురు క్యూబా వైద్యులపై దాడులు జరిగాయి. స్థానికులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవించారు. ఒర్లాండో ఫిగ్వెరా అనే ఆఫ్రో-వెనిజులన్ యువకుడిని నిరసనకారులు అత్యంత దారుణంగా చంపారు. ఇది ప్రజాస్వామ్య పోరాటం కానే కాదు, ప్రతిఘటన పేరిట జరిగిన హింసాత్మక ఉద్యమం. దేశభక్తి పేరిట మచాడో, ఆమె అనుచరులు ఈ ఘటనను సమర్థించారు. ఇది ఆమె రాజకీయ దృక్పథానికి తార్కాణం. హింసను స్వేచ్ఛగా మలచడం మచాడో రాజకీయ తత్వానికి మూలం. చర్చలు, శాంతికి బదులుగా ఆమె హింసను ప్రోత్సహించారు. సామాజిక, జాతీయ స్వాతంత్ర్యం బలహీనపడటాన్ని మరుగునపడేసే స్వేచ్ఛ బల ప్రదర్శన ఇది. మచాడోకు నోబెల్ శాంతి పురస్కారం ఎందుకిచ్చారనేది ప్రపంచ రాజకీయాలను పరిశీలిస్తే చాలా స్పష్టంగా తెలుస్తుంది. వెనిజులాపై ట్రంప్ సర్కార్ విధించిన కఠిన ఆంక్షలను గతంలో ఆమె సమర్థించారు. ఆ ఆంక్షల మూలంగా వెనిజులాలో చాలామంది పేదలు తీవ్ర అవస్థలు పడ్డారు. దవాఖానలలో మందుల కొరత ఏర్పడింది. వలసవాదులను నిర్బంధించిన, లాటిన్ అమెరికా ప్రజల జీవితాలను దుర్భరం చేసిన వ్యక్తికి ఆమె మద్దతిచ్చారు. తద్వారా స్వేచ్ఛ పేరుతో అణచివేతను న్యాయబద్ధం చేసిన శక్తికి అండగా నిలబడ్డారు. మచాడోకు నోబెల్ కమిటీ బహుమతి ఇవ్వడమంటే.. దేశాల స్వతంత్రతను చిన్నచూపు చూడటం, బలప్రయోగంతో నియంత్రించడాన్ని శాంతి అని భావించే ఆలోచనలను అంగీకరించడమే. ఇలా చేయడం నోబెల్ కమిటీకి కొత్త కాదు. హెన్రీ కిసింజర్ మొదలుకొని బరాక్ ఒబామా వరకు యుద్ధం, ఆంక్షలు, విధ్వంసంతో సంబంధమున్న నేతలకే నోబెల్ శాంతి బహుమతి దక్కింది. వాస్తవంగా శాంతి కోసం పాటుపడిన వారికి కాకుండా శాంతి గురించి ప్రసంగాలు చేసి పురస్కారం పొందినవారి జాబితాలో ఇప్పుడు మచాడో కూడా చేరిపోయారు. శాంతి కోసం ఇతరులు నిజంగా చేసిన ప్రయత్నాల కంటే వీరి ప్రసంగాలనే శాంతికి కృషిగా చూస్తున్నారు. నోబెల్ శాంతి పురస్కారం ఇకపై శాంతి కోసం కృషిచేసిన వారిని గౌరవించేది ఎంతమాత్రం కాదు. తమ విధానాలను సమర్థించే, తమకు అనుకూలంగా వ్యవహరించే వారిని పాశ్చాత్య దేశాలు గౌరవించుకునే వేదికగా అది మారిపోయింది. శిథిలాల కింద చిక్కుకున్న పిల్లలను రక్షించిన పాలస్తీనా వైద్యులు, అమెరికాలో బహిష్కరణకు గురైన తమ పిల్లల కోసం పోరాడుతున్న వెనిజులా తల్లులు, తమ భూముల కోసం పోరాటం చేస్తున్న గిరిజన మహిళలు తదితర నిజమైన శాంతియోధులకు అన్యాయం జరిగింది. వాస్తవానికి శాంతి కోసం పోరాడుతున్నది వీరు. కానీ, నోబెల్ కమిటీ మాత్రం వీరిని విస్మరిస్తున్నది. శాంతి అనేది ఆడంబర వేదికలపై పురుడుపోసుకోదు. శాంతి అంటే సమావేశాల్లో ప్రసంగం కాదు. అన్యాయపు రాజ్య శక్తికి వ్యతిరేకంగా నిలబడే సాధారణ పౌరుల నుంచి శాంతి పుడుతుంది. పేదరికంలోకి నెట్టడాన్ని ధిక్కరించే కార్మికులు, భూకబ్జాలకు వ్యతిరేకంగా పోరాడే రైతులు, దిగ్బంధం,

# సంపాదకీయం

## గాజా శాంతితో పాలస్తీనా ప్రభవించేనా

గాజాలో ఎట్టకేలకు శాంతివీచిక వీస్తోంది. హమాస్ చెరలో (బతికి) ఉన్న ఇజ్రాయెలీలు స్వగృహాలకు చేరుకున్నారు. ఇజ్రాయెలీ సైనిక దళాలు, వైమానిక సేన తమ పాశవిక దాడులను (ప్రస్తుతానికి) నిలిపివేశాయి. క్రూర ముట్టడిలో అల్లాడిపోయిన పాలస్తీనియన్లకు మళ్లీ ఆహారం, ఔషధాలు, ఇతర సహాయ సామగ్రి అందుబాటులోకి రావడం ఆరంభమయింది. ఈ శుభ పరిణామాలకు హర్షించని వివేకశీలురు ఈ ధరిత్రిపై ఎవరుంటారు? అయితే గాజాలో కాల్పుల విరమణ ఒక చిన్న ముందడుగు మాత్రమే అని సమస్త దేశాల ప్రజలకూ తెలుసు. సుస్థిర శాంతికి ఇంకా ఎన్నో అవరోధాలు ఉన్నాయి. కష్టసాధ్యమైన గమ్యమది. ఆ దిశగా ప్రస్థానం చాలా కఠినమైనది. ఈ వాస్తవమూ ప్రపంచ శాంతికాముకులు అందరికీ తెలుసు. గాజాకు శాంతి పునరాగమిస్తున్న వేళ, పాలస్తీనియన్లు%-%యూదుల మధ్య ఘర్షణపై ముందుచూపుతో వ్యక్తం చేసిన భావాలు, అభిప్రాయాలు ఉన్న రెండు విశిష్ట పుస్తకాలను చదవడం తటస్థించింది. ఆ రెండూ 1980ల్లో ప్రచురితమయ్యాయి. విశాల దృక్పథంతో రాసిన పుస్తకాలవి. పాలస్తీనియన్ల%-%ఇజ్రాయెలీల ఘర్షణ గురించి నాలుగు దశాబ్దాలకు పూర్వం రచయితలు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకూ ఉపయుక్తమైనవి. వీటిలో మొదటిది దక్షిణాఫ్రికాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు జో స్లోవో ఆత్మకథ. స్లోవో 1926లో లిథువేనియాలో జన్మించారు. 1930ల్లో యూరోప్‌లో యూదు వ్యతిరేక దమనకాండ తీవ్రమైనప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాకు వలసపోయి జోహాన్నెస్‌బర్గ్‌లో స్థిరపడింది. 1960ల్లో ప్రవాసానికి వెళ్లేదాకా స్లోవో ఆ నగరంలోనే నివసించారు. వర్ణ వివక్ష పాలన నుంచి విముక్తమైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివచ్చిన స్లోవో కొద్దికాలం నెల్సన్ మండేలా ప్రభుత్వంలో గృహ నిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు. కేన్సర్ వ్యాధితో 1995లో మరణించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం చివరిదశలో ఆయన ఇటలీలో మిత్ర రాజ్యాల తరపున పోరాడారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా సైనికుడుగా యూరోప్‌లో కొంతకాలం ఉన్నారు. 1946లో సైనిక విధుల నుంచి విడుదలైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివస్తూ ఇజ్రాయెల్ వెళ్లారు. అక్కడ ఒక కిబ్బుట్జ్ (సామూహిక జీవన గ్రామం)ను సందర్శించారు. టెల్ అవీవ్‌కు సమీపంలో ఉన్న కిబ్బుట్జ్ సామ్యవాద సమాజ జీవనశైలికి ప్రతిబింబంగా ఉందని స్లోవో అభిప్రాయపడ్డారు. కిబ్బుట్జ్‌లోని ఈ వెలుగునేకాకుండా చీకటి పార్శ్వాన్ని కూడా ఆయన గుర్తించారు. బైబిల్ ఆదేశాలలో ఒకటి ఆ కిబ్బుట్జ్ వాసుల ఆలోచనలను బాగా ప్రభావితం చేస్తోందని స్లోవో రాశారు. పాలస్తీనా భూమిని మళ్లీ స్వాధీనం చేసుకోవడమనేది ప్రతి యూదు మతస్థుడి కర్తవ్యంగా ఉండాలన్నదే ఆ ఆదేశం. ఇరవయో శతాబ్ది పరిస్థితుల్లో ఆ ఆదేశానికి అర్థమేమిటి? పాలస్తీనాలో ఐదు వేల సంవత్సరాలకు పైగా నివసిస్తున్న వారినందరినీ పారద్రోలి ఆ భూమిని యూదు రాజ్యంగా చేసుకోవడమే. అంతిమంగా జరిగింది కూడా ఇదే కదా. నేను చదివిన రెండో పుస్తకం - లో కూడా పాలస్తీనా సమస్య గురించి సంక్షిప్త అయితే ప్రభావదాయక వ్యాఖ్యలు ఉన్నాయి. ఈ పుస్తక రచయిత మెక్సికన్ కవి, నోబెల్ పురస్కార గ్రహీత, మన దేశంలో మెక్సికో రాయబారిగా పనిచేసిన ఆక్టావియో పాజ్. ఉభయ అమెరికా ఖండాలు, పశ్చిమాసియా, భారత్ చరిత్ర, సంస్కృతులపై విలువైన వ్యాసాలు ఉన్న పుస్తకమది. 1960ల్లోను, 1970ల్లోను పాలస్తీనియన్ గెరిల్లాలు ఇజ్రాయెల్ క్రీడాకారులను వధించారు, ఇజ్రాయెల్ పౌర విమానాలను హైజాక్ చేశారు. పాలస్తీనియన్ స్వయం నిర్ణయాధికార హక్కు కోసం పోరాడుతున్న పీఎల్‌ఓ, ఇతర మిలిటెంట్ బృందాలు పాల్పడిన ఈ చర్యలను పాజ్ ఏ మాత్రం సమర్థించలేదు. 'పాలస్తీనియన్లు అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఎటువంటి మినహాయింపు లేకుండా అసహ్యకరమైనవి. వారి విధానాల్లో మతోన్మాదం ఉన్నది. రాజీలేని మొండి వైఖరి లక్ష్యసాధనకు తోడ్పడుతుందా?' అని ప్రశ్నిస్తూ ఆయన ఇంకా ఇలా వ్యాఖ్యానించారు: 'అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఆమోదయోగ్యమైనవి కాకపోయినప్పటికీ స్వయం నిర్ణయాధికార హక్కుకై వారి డిమాండ్ పూర్తిగా న్యాయబద్ధమైనది'. ఈ పోరాటంలో ఎవరూ నిర్ణయాత్మక విజయాన్ని సాధించలేరు. యూదులు, పాలస్తీనియన్లు ఇరుగుపొరుగువారుగా ఉండి తీరక తప్పదు' అని పాజ్ స్పష్టం చేశారు. పాజ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న కాలంలో పాలస్తీనా సమస్యకు రెండు దేశాల పరిష్కారం సాధ్యమని ఎవరూ భావించలేదు. 1967లో తాము ఆక్రమించుకున్న ప్రాంతాన్ని వదిలివేసేందుకు ఇజ్రాయెల్ ససేమిరా అంగీకరించలేదు. 1967కు పూర్వపు సరిహద్దులతోనైనా ఇజ్రాయెల్‌ను గుర్తించేందుకు పీఎల్‌ఓ అంగీకరించడం లేదు. పాలస్తీనియన్ల, ఇజ్రాయెలీల మొండివైఖరి నీతిబాహ్యమైనది, ఆచరణ సాధ్యంకానిదని పాజ్ గర్హించారు. పాలస్తీనా సమస్యకు సైనిక పద్ధతుల్లో ఏ నాటికీ పరిష్కారం లభించదని ఆయన స్పష్టం చేశారు. సుస్థిర శాంతికి, సమన్వయానికి ప్రాధాన్యమిచ్చే సూత్రబద్ధ రాజకీయ చర్చల ద్వారా మాత్రమే శాశ్వత పరిష్కారం లభించగలదని ఆయన అన్నారు. యూదులకు వలే పాలస్తీనియన్లకు కూడా మాతృదేశాన్ని కలిగి ఉండే హక్కు ఉందని పాజ్ కరాఖండీగా చెప్పారు. పాలస్తీనియన్లు, యూదుల మధ్య ఎడతెగని ఘర్షణకు శాశ్వత పరిష్కారం ఏమిటి? తమ సొంత దేశంగా చెప్పుకోగల మాతృభూమిని ఇరువురూ పొందడం మాత్రమేనని పాజ్ నొక్కి చెప్పారు. ఇది సత్యం. ఆ మెక్సికన్ కవి ఈ నిజాన్ని వక్కాణించిన పది సంవత్సరాల తరువాత 1990వ దశకం ప్రథమార్ధంలో పీఎల్‌ఓ, ఇజ్రాయెల్ ప్రభుత్వం ఓస్లో ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇజ్రాయెల్ అస్తిత్వ హక్కును పీఎల్‌ఓ గుర్తించగా పాలస్తీనియన్లకు

## ట్రంప్ అయోమయావస్థ!



తన పదవీకాలం చివరి దశలో అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తడబాటుకు లోనయి ఏదేదో మాట్లాడి దేశాన్ని ఇరకాటంలో పెట్టేవారు. అయినా తమ అధ్యక్ష అభ్యర్థిగా డెమాక్రటిక్ పార్టీ ఆయన్నే ఎంచుకోవటం, చివరికి ఆయన పోటీ నుంచి తప్పు కోవటం వంటి పరిణామాలు ఆ పార్టీ ఓటమికి గల పలు కారణాల్లో ఒకటనిఅంటారు. ప్రస్తుత అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారం దక్కి ఏడాది కాకుండానే ఆ కోవలో చేరిపోయారు. ఏం మాట్లాడుతున్నారో, ఎందుకు మాట్లాడుతున్నారో అవగా హన లేకుండా తనకు తోచినట్టు మాట్లాడుతున్నారు. రష్యా వద్ద ముడిచమురు కొను గోలు ఆపేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్టు ఆయన గురువారం ప్రకటించారు. దీన్ని నేరుగా ఖండించటానికి మన దేశం మొహమాట పడినట్టుంది. అందుకే ఆ వెంటనే మీడియా సమావేశంలో మాట్లాడిన మన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ట్రంప్ వ్యాఖ్యల్ని ఖండించకుండా అధినేతలిద్దరి మధ్యా ఫోన్ సంభాషణలు జరిగినట్టు సమాచారం లేదని తెలిపి ఊరుకున్నారు. ముడి చమురు విషయంలో మాత్రమే కాదు, వేరే అంశాల్లోనూ ట్రంప్ అయోమయంగా మాట్లాడారు. ఇరాన్, పాకిస్తాన్‌లు రెండూ ఘర్షణలకు దిగినప్పుడు 200 శాతం సుంకాలు విధిస్తానని ఇద్దరినీ హెచ్చరించానని,దాంతో వారు దారికొచ్చి తన ఆదేశాన్ని శిరసావహించారని ఆయన చెప్పుకున్నారు. ఆయన భారత్ బదులు ఇరాన్ అన్నారని అందరికీ అర్థమైంది. అలాంటి వారందరికీట్రంప్ ఇప్పటికే పలుమార్లు చేసిన ఈ మాదిరి ప్రకటనల్ని భారత్ ఖండించిందని కూడా తెలుసు. కానీ తెలియనిది లేదా మరిచిపోతున్నది ట్రంప్ మాత్రమే. అమలులో ఉన్న అంతర్జాతీయ నియమాల ప్రకారం ఒక దేశం నుంచి దిగుమతులు ఆపేయాలని, దానితో సంబంధ బాంధవ్యాలు నెరపరాదని ఆదేశించగల అధికారం భద్రతా మండలికి మాత్రమే ఉంటుంది. కానీ దురదృష్టమేమంటే కొన్ని దశాబ్దాలుగా అమెరికా ఆ అధికారాన్ని కబ్జా చేసి తాను గీసిన బరి దాటకూడదని దబాయిస్తోంది. రష్యా మన దేశానికి చిరకాల మిత్ర దేశం. సైనిక, వాణిజ్య, ఆర్థిక రంగాల్లో ఆ దేశంతో మన అనుబంధం దశాబ్దాల నాటిది. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక ఆ దేశం నుంచి చమురు కొనుగోలు నిలిపేయాలంటూ బైడెన్ హయాం నుంచే అమెరికా ఒత్తిళ్లు తీసుకురావటం మొదలెట్టింది. తన ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు ఎంతో అవసరమైనఇంధన అవసరాలకు అనుగుణంగా మాత్రమే నిర్ణయం తీసుకుంటామని మన దేశం పలుమార్లు చెప్పింది. అందుకు ఆగ్రహించి గత ఆగస్టులో అప్పటికే విధించిన 25 శాతం సుంకాలకు తోడు ట్రంప్ మరో 25 అదనంగా వడ్డించారు. ఈ ఏడాది తొమ్మిది నెలల్లో మన దేశం రష్యా నుంచి సగటున రోజుకు 17 లక్షల బ్యారెళ్ల ముడి చమురు దిగుమతి చేసుకుంది. ఈ నెల మొదటినుంచి అది మరో లక్ష బ్యారెళ్ల మేర పెరిగింది. నిజానికి ఇందులో ప్రైవేటు సంస్థల వాటా అధికం. అమెరికా ఒత్తిళ్లను మన ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు మొన్న జనవరితో పోలిస్తే చమురు దిగుమతుల్ని తగ్గించాయి. జనవరిలో కోటి బ్యారెళ్లకు పైగా దిగుమతి చేసుకున్న ఆ సంస్థ గత నెల 46 లక్షల బ్యారెళ్లకు కుదించింది. పోనీ రష్యా బదులు వెనిజులా లేదా ఇరాన్ నుంచి అదనపు చమురు కొనుగోలుకు మన దేశం ప్రతిపాదించింది. కానీ దానికి సైతం జవాబు లేదు. కనీసం అమెరికాతో ఉన్న 4,270 కోట్ల డాలర్ల వాణిజ్య లోటు భర్తీ కోసం వంటగ్యాస్ దిగుమతికి ప్రతిపాదించింది. అందుకు కూడా సానుకూల స్పందన లేదు. ప్రస్తుతం అమెరికా నుంచి మన వార్షిక చమురు కొనుగోళ్ల విలువ 1,300 కోట్ల డాలర్లు. భారత్%-%అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు ప్రారంభం కావటానికి ముందు కొన్ని అంశాలను చక్కదిద్దాలని, ఆ దిశగా కృషి చేస్తున్నామని గత నెలలో విదేశాంగ మంత్రి జైశంకర్ చెప్పారు. కేంద్ర వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ప్రస్తుతం ఆ పని మీదే అమెరికాలో ఉన్నారు. ఆ విషయంలో ఒక అవగాహన ఏర్పడేందుకు అమెరికా తనవంతు ప్రయత్నించాల్సి ఉండగా ట్రంప్ తన అర్థరహిత ప్రకటనలతో సమస్యనుమరింత జటిలం చేస్తున్నారు. ఇది సరికాదు.

## దక్షిణ భారత సినీ చరిత్ర ఆరంభించిన వ్యక్తి..




1915 నుండి మద్రాసులో తెలుగు, తమిళమే గాక కన్నడ, మలయాళ భాషారంగం వారు కూడా తొలినాటి మూకీలను రూపొందించారు. మద్రాసులో తొలినాటి మూకీల ప్రదర్శనకు ప్రొఫెసర్ స్టీవెన్సన్ 1896లో శ్రీకారం చుట్టాడు. ఆయన మదరాసు విడిచి వెళ్లాక 1900 సంవత్సరంలో మద్రాస్‌లో మొదటి సినిమా హాలు నిర్మాణం జరుపుకున్నది. మౌంట్ రోడ్‌లోని పోస్టాఫీస్ ఆవరణలో భాగంగా ఉన్న ఒక పురాతన కట్టడంలో మేజర్ 'మౌంట్ వార్విక్' అనే ఆంగ్లేయుడు దీన్ని నిర్మించాడు.

### మార్లిన్ మన్రో.. సెక్స్ సింబల్ కాదు, సాంస్కృతిక సంకేతం ఆమె గ్లామర్ వెనుక ఉన్న కథ

ఎలక్ట్రిక్ థియేటర్ పేర నిర్మితమైన ఈ టాకీస్ దక్షిణ భారతదేశంలో తొలి సినిమా థియేటర్. ఇందులో రోజువారీగా మూకీలను ప్రదర్శించే వారు. వీటిని చూసే రఘుపతి వెంకయ్య సినిమారంగం పట్ల ఆకర్షితులైనారు. అదే కాలంలో విదేశీ చిత్రాలు తయారు చేసే కొందరు తమ చిత్రాలను, వాటితో పాటు ప్రొజెక్టర్ తదితర పరికరాలను తమ రిప్రజెంటేటివ్‌లకు ఇచ్చి ఇతర దేశాలకు పంపేవారు. అలా 1904లో సిలోన్ మీదుగా వచ్చి తిరుచినాపల్లిలో సినీ ప్రదర్శనలిస్తున్న ఒక ఫ్రెంచ్ ఏజెంట్ డూపాంట్ జబ్బు పడి స్వదేశానికి తిరిగి వెళుతూ తన దగ్గరున్న సినిమా పరికరాలను అమ్మకానికి పెట్టాడు.

ట్రంప్ నోబెల్ కమిటీ.. నోబెల్ ప్రైజ్ స్వతంత్రతను నిరూపించుకున్న సంస్థ

### తొలి సినీ ఎగ్జిబిటర్‌గా చరిత్రకెక్కి..

అక్కడి రైల్వే శాఖలో డ్రాఫ్ట్‌మెన్‌గా పనిచేస్తున్న సా మికణ్ణు విన్సెంట్ అనే ఔత్సాహికుడు వాటిని రూ.200కు కొని మూకీల ప్రదర్శనలు ప్రారంభించాడు. వాటిలో 'లైఫ్ ఆఫ్ క్రైస్ట్' వంటి 45ని.ల నిడివి గల మూకీ కూడా ఉన్నది. ఇక్కడి నుండి సీన్ కట్ చేస్తే ఆ తరువాతనే రఘుపతి వెంకయ్య మూకీల ప్రదర్శనలు జరిగాయి. ఇవన్నీ ప్రదర్శనా రంగం గురించి విషయాలు, వాస్తవాలు. సామికణ్ణు విన్సెంట్, 1905లో ప్రదర్శనలు ప్రారంభించిన ఈయన టూరింగ్ సినిమా ప్రదర్శనలిస్తూ దక్షిణ భారతంలో తొలి సిని ఎగ్జిబిటర్‌గా చరిత్రకెక్కారు. విన్సెంట్ తొలిమూకీ ప్రదర్శన తిరుచ్చిలోని సెంట్ జోసెఫ్ స్కూల్లో ఇచ్చాడు. 'ఎడిసన్స్ సినిమాటోగ్రాఫ్' అని తన బృందానికి పేరు పెట్టుకుని మధురై, తిరునల్వేలి, రామేశ్వరంలలో ప్రదర్శనలిచ్చాడు. అటు నుండి మద్రాసు వచ్చి 75 రోజుల పాటు మూకీలను ప్రదర్శించాడు. మద్రాస్ ప్రెసిడెన్సీ అంతటనే కాకుండా బొంబాయి, లక్నో, పెషావర్, లాహోర్‌లలో కూడా తన ప్రదర్శనలిచ్చాడు విన్సెంట్. అప్పటివరకు కార్బైడ్ జెట్ బర్నర్స్‌తో ప్రొజెక్టరుతో నడిపే ఆయన 1909 నాటికి ఎలక్ట్రిక్ కార్బన్‌తో నడపడం మొదలుపెట్టాడు. అయితే ఈ చరిత్రను మొత్తంగా విస్మరించి, 1910లో మద్రాసులో సినిమాల ప్రదర్శనలిచ్చిన రఘుపతి వెంకయ్యను దక్షిణ భారత సినీ ప్రదర్శనలకు ఆద్యుడనే ప్రచారం సరికాదు.

### ప్రభుత్వ నిర్లక్ష్యం.. ప్రమాదంలో విద్యార్థుల భవిష్యత్తు!

### రఘుపతి వెంకయ్య తొలి తెలుగువాడు..

చరిత్ర లోతుల్లోకి వెళ్లి చిత్త శుద్ధితో చూస్తే అసలు భారతదేశ చిత్ర పరిశ్రమే మద్రాసు నగరంలో పుట్టిందని తెలు సుకో గలుగుతాం. 1912లో 'భక్త పుండరీక' చిత్రం ని ర్మించిన టోర్నే కంటే, 1913లో రాజాహరిశ్చంద్ర తీసిన దాదాఫాల్కే కంటే, 1909లో ఒక తెలుగుబిడ్డ రఘుపతి వెంకయ్య మద్రాసు మహానగరంలో తెలుగు సినిమా పరిశ్రమకు.. నిజం చెప్పాలంటే భారత సినిమా పరిశ్రమకు ప్రాణ ప్రతిష్ట సలిపి, చరిత్రను సృష్టించాడు (ఇంటూరి వెంటేశ్వరరావు, అరవై ఏళ్ల తెలుగు టాకీ' వ్యాసం 'అరవై ఏళ్ల తెలుగు 'సినిమా', కిన్నెర పబ్లికేషన్స్ 1991) అని రా సుకున్న దాంట్లో ఏమాత్రం నిజం లేదని, మద్రాసులో మూ కీల ప్రదర్శనకు ఆద్యుడు ఆయన కాదని, 1905లో తొలుత సైలెంట్ సినిమాల ప్రదర్శనను నిర్వహించిన సామికణ్ణు విన్సెంటేనని తేటతెల్లమవుతున్నది. అయితే రఘుపతి వెం కయ్యను మద్రాసులో మూకీలను ప్రదర్శించిన తొలి తెలుగువాడిగా పేర్కొనడానికి ఎలాంటి అభ్యంతరాలుండవు.

నిషేధిత జాబితా భూములకు.. ఇప్పటికైనా మోక్షం కలిగేనా?

చరిత్రను వాస్తవాధారితంగా చెప్పుకోవాలి..

ఈ విన్సెంట్ ఆ తరువాత పాథే ప్రొజెక్టర్ కంపెనీకి దక్షిణ భారత డీలర్‌గా మారాడు. ఈయన దక్షిణ భారతదేశంలో 200పైగా టూరింగ్ టాకీసులను నడిపేవాడు. చెన్నైలో సెమి పర్మినెంట్ పద్ధతిలో 'ఎడిసన్' పేరుతో ఒక థియేటర్‌ను కూడా కట్టించాడు. తన సినిమా ప్రదర్శనలను మన దేశంలోనే గాక విదేశాల్లో నిర్వహించి పెద్ద వ్యాపారమే చేశాడు. ఇప్పటికీ సామికణ్ణు విన్సెంట్ పుట్టిన రోజును తమిళనాడులోని థియేటర్ యజమానులు సినిమా థియేటర్స్ డేగా పాటిస్తారు. చరిత్రను తమకు అనుకూలంగా చెప్పుకోకుండా వాస్తవాధారితంగా చెప్పుకోవాలి. సామికణ్ణు విన్సెంట్ మద్రాసులో, సినిమా ప్రదర్శనలు ఇచ్చిన మొదటి భారతీయుడిగా చరిత్రకి ఎక్కాడు. ఈయన ప్రదర్శన తర్వాతనే మద్రాస్ లో సినిమాలకు ఆదరణ పెరిగి 1915లో నటరాజ మొదలియార్ అన్న తమిళుడు తొలిసారిగా కీచకవధ అన్న దక్షిణ భారత సైలెంట్ మూవీని తీశాడు. ఆ చరిత్ర తర్వాత భాగాలలో తెలుసుకుందాం.

## బందూక్‌లతో తెలంగాణ బద్నాం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బందూక్‌లను వదిలేసి విప్లవకారులు జనజీవనంలోకి వస్తుంటే.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కొంతమంది నాయకులు, వాళ్ల అనుచరగణం మాత్రం బందూక్ సంస్కృతిని, రౌడీ సంస్కృతిని, వసూళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. మళ్లీ ఈ విషసంస్కృతి ఏకంగా సీఎం కార్యాలయం నుంచే తెలంగాణలోకి ప్రవేశించిందని ఆయన మంత్రివర్గంలోని సీనియర్ మహిళా మంత్రి కూతురే చెప్పిన మాటలు విస్తుగొలుపుతున్నాయి. రేవ్ పార్టీ సంస్కృతి, గాంజా సంస్కృతి, యూరియా ఉండదు కానీ, నకిలీ యూరియా సంస్కృతి, మహిళలను నీచంగా చూసే సంస్కృతి, విచ్చలవిడి సంస్కృతి, మాట తప్పే సంస్కృతి.. ఇలా కాంగ్రెస్ పాలనలో అష్టవక్రత తెలంగాణను మసకబారుస్తున్నది. కొండా ఎపిసోడ్‌లో పంపకాల దగ్గర వచ్చిన తగవు అసలు తెలంగాణలో ఏం జరుగుతున్నదో ప్రపంచానికి తెలియజేసింది. ఇది బయటపడిన ఒక్క ఘటన మాత్రమే. ఇలాంటివి ఇంకా ఎన్నో ఉండొచ్చు. ఓవైపు అన్నదాత, నేతన్న, బడుగు, బలహీనవర్గాలవారు ఇబ్బందులను తట్టుకోలేక, ప్రభుత్వ తోడ్పాటు దొరకక రోజుకొకరు చొప్పున బలవన్మరణాలకు పాల్పడుతుంటే మరోవైపు వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, మంత్రివర్గం, ఉన్నతాధికారులు తమ వాటాల పంచాయితీల్లో మునిగితేలుతున్నారు. రాష్ట్రంలో గత ఏడాది కాలంగా జరుగుతున్న ఘటనలే అందుకు నిదర్శనమని మేధావి వర్గాలు అంటున్నాయి. మొన్న మంత్రికి తెలియకుండా ఓఎస్డీని తీసేయడం, నిన్నటికి నిన్న ఏకంగా ఆ మంత్రి ఇంటిపైకి టాస్క్‌ఫోర్స్ పోలీసులను పంపడం, నేడు క్యాబినెట్ మీటింగ్‌లోనూ మంత్రి కనిపించకపోవడం, తన నివాసాల వద్ద సెక్యూరిటీని తీసేయడం దాకా ఈ పంచాయితీ వెళ్లింది. వరంగల్ ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మధ్య రూ.71 కోట్ల విలువైన మేడారం పనుల టెండర్ల విషయంలో తలెత్తిన వివాదంలా బయటికి కనిపిస్తున్నా%ొ% ఇది అంతకుమించినదని కొండా సుస్మిత వ్యాఖ్యలతో తేటతెల్లమైంది. ఎక్కడి హుజూర్‌నగర్, ఎక్కడి డెక్కన్ సిమెంట్ కంపెనీ. ముఖ్య నేత, ఆయన అనుయాయుల కండ్లు ఆ కంపెనీపై పడ్డాయని, దాన్ని దోచుకోవడానికి ప్లాన్ వేశారని, కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ద్వారా పూర్తి సమాచారం తెలుసుకోవాలని రోహిన్‌రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డే పురమాయించారని, ఆ క్రమంలో పొడసూపిన వివాదాలే సుమంత్‌ను కుట్రలో ఇరికించడానికి కారణమయ్యాయని సుస్మిత పూసగుచ్చినట్టుగా వివరించారు. సీఎం, ఆయన తమ్ముళ్లు చేస్తున్న కుట్రలు ఆమె వెర్షన్‌తో స్పష్టమయ్యాయి. మంచిరేవులలో రోడ్డు కోసం దేవాదాయ శాఖ భూమి కబ్జా ప్లాన్‌కు సహకారమందించడం మొదలు సీఎంకు, ఆయన



తమ్ముళ్లకు రోహిన్‌రెడ్డి షాడో ఏజెంటుగా వ్యవహరిస్తున్నారని, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వంటి సీనియర్ మంత్రుల శాఖల్లోనూ ఆయన చెప్తేనే పనులు జరుగుతున్నాయని పేపర్లలో వార్తలు వస్తూనే ఉన్నాయి. అంబర్‌పేట్ నుంచి పోటీ చేసి ఓడినా ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్నారని ఏకంగా మంత్రి కూతురే సెలవిచ్చారు. ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదని సుస్మిత తెలివిగా తమకు అనుకూల వెర్షనే చెప్పినా%ొ% బీసీ కార్డు వాడుతూ సానుభూతిని పొందాలని చూసినా%ొ% మొత్తానికే తనకేం తెలియదని కొండా మురళి అన్నా%ొ% నిజానిజాలు నిగ్గుతేల్చడం కోసం వచ్చిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు సుమంత్‌ను అప్పగించకుండా, కేవలం బంధువని సాకులు చెప్తూ ఆయనను కాపాడటానికి ఏకంగా మంత్రే రంగంలోకి దిగడం అసలు బాగోతాన్ని బట్టబయలు చేసింది. బంధువని చేస్తే అసలు సంగతి ఏమిటో, ఎంత పెద్దదో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోలేరన్నది వారి ఎత్తుగడ కావచ్చు. అయితే ఈ ఎపిసోడ్‌లో మరో మంత్రి ఉత్తమ్, డెక్కన్ కంపెనీ ప్రతినిధులు ఐజీకి ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు ఏమైంది? తనకేమీ సంబంధం లేదని కొండా సురేఖతో ఉత్తమ్ ఎందుకన్నారు? అసలు సుస్మిత చెప్పిన వెర్షన్‌లో నిజానిజాలేంటి? అనేవి ప్రజలకు తెలియాల్సిందే. రాష్ట్రంలో ఇప్పటికే మూసీ ప్రక్షాళన పేరుతో సామాన్యులను, మధ్యతరగతిని, పేదలను సర్కార్ భయకంపితులు చేస్తున్నది. ఎంజీబీఎస్‌ను ముంచడానికి చేసిన కుట్రలు కండ్లముందే ఉన్నాయి. మరోవైపు బడా బాబులు, ఎమ్మెల్యేలు దర్జాగా కబ్జాలు చేస్తుంటే కిక్కురుమనని హైడ్రా.. పేదలను, మధ్యతరగతిని మాత్రం ఎలా బెదిరిస్తున్నదో నిత్యం వార్తల్లో చూస్తూనే ఉన్నాం. అయితే వీటన్నింటి వెనకాల ఉన్న తతంగమేంటో నిన్నటి కొండా వివాదంతో ప్రజలకు తెలిసిపోయింది. ఏదేమైనా%ొ% నయానో, భయానో బెదిరించాలని, ఆస్తులను దోచుకోవాలని, దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టేయాలనే వారి తపన స్పష్టంగా సమాజం ముందుకువచ్చింది. అయితే ఏకంగా కెమెరాల సాక్షిగా ఓటుకు నోటిస్తూ దొరికిపోయాక కూడా తనను ముఖ్యమంత్రిని చేసిన సమాజం మీద సీఎంకు జాలి లాంటిది ఏదీ లేదని ఇప్పటికైనా నేటి సమాజానికి అర్థం కావాల్సి ఉంది. 'ఇలా వసూళ్ల కోసం అవకాశాలు సృష్టించుకోవడం ఏయే శాఖల్లో, రంగాల్లో జరుగుతున్నది? అది కేవలం సీఎం స్థాయిలోనే ఆగిందా%ొ% లేక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నతాధికారులు మొదలు అధికారం చేతిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎవరికి వారు ఇదే పని చేస్తున్నారా?' అని ప్రజలు, ముఖ్యంగా యువత ఇప్పుడు ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ఈ అవినీతి భూతమనేది ఓ అంటువ్యాధి లాంటిది. రోజూ పేపర్ చదువుతున్న ఎవరికైనా ఈ విషయం ఇట్టే అర్థమవుతుంది. మచ్చుకు కొన్ని చెప్పాలంటే మొన్న నిబంధనలను తుంగలో తొక్కి కార్మిక సంక్షేమ నిధి నుంచి రూ.349 కోట్లను గ్రూప్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రైవేట్ ఏజెన్సీ ఖాతాలోకి మళ్లించారు. నిన్న బాలానగర్‌లో వందల కోట్ల విలువ చేసే భూమిని ప్రైవేటుపరం చేశారు. వైద్యారోగ్య శాఖలోనూ విచ్చలవిడిగా అక్రమ కొనుగోళ్లు నడుస్తున్నాయి. సంక్షేమ శాఖల్లో గుడ్ల టెండర్లు మొదలు ట్రాన్స్‌ఫర్ల దాకా ఏం జరుగుతున్నదో నిత్యం చూస్తున్నాం. ఇక ఏసీబీ దాడుల పేరుతో జరుగుతున్న తతంగమూ వసూళ్ల పర్వానికేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓవైపు ప్రభుత్వ పనితీరు ఇలా ఉంటే, మరోవైపు అధికారులూ తగ్గడం లేదు. నిన్నటికి నిన్న నీటిపారుదల శాఖలో చెరువు జాగాలకు ఎన్వోసీల వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయని, ఉన్నత స్థాయి వ్యక్తులకు రావాల్సిన వాటాల్లో తేడాల వల్ల ఏకంగా 160 మందికి పైగా ఇంజినీర్ల బదిలీలు జరిగాయని, దీనికి తోడు తమ అనుయాయులను అందలమెక్కించడానికి పాతవారిని తప్పించారనే ఆరోపణలూ గుప్పుమంటున్నాయి. ఇక భూముల సెటిల్‌మెంట్లు, ట్రాన్స్‌ఫర్‌ల పేరిట వసూళ్లు చేయడానికి జిల్లాలు మొదలు సచివాలయం వరకూ ఉన్నతాధికారులు ఏకంగా ప్రైవేట్ ఆఫీసులు తెరిచి తమ బంధువులతో ఫైల్స్ క్లియర్ చేయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే రెండేండ్లుగా గుట్టుచప్పుడు కాకుండా నడిచిన ఈ తతంగం ఇప్పుడు తారస్థాయికి చేరింది. ఇన్నాళ్లు తమను కంట్రోల్‌లో ఉంచిన సూపర్ పవర్‌కు సైతం అవినీతి మూటలు చేరడం, తద్వారా వచ్చిన భరోసా మరింత దోపిడీకి ఎగదోసి ఉండొచ్చు. వెరసి అది మంత్రుల మధ్య వివాదాలను సైతం బహిర్గతం చేస్తున్నది.

## దీపావళి వెలుగులు... ప్రమాదాలు కాకూడదు



మంగళగిరి(**అక్షర విజేత**): దీపావళి టపాసులు కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండి, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష విజ్ఞప్తి చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా బాణాసంచా వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. దీపావళికి దీపాలు వెలిగించుకోవడంతోపాటు క్రాకర్స్ కాల్చడం ఆనవాయితీ అని, జాగ్రత్తలు పాటించకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. దీపావళి టపాసులు కాల్చే సమయంలో ప్రమాదవశాత్తు శరీరం కాలితే ఐస్ పెట్టడం, పసుపు రాయడం వంటివి చేయరాదని, రన్నింగ్ వాటర్ కింద కాలిన భాగాన్ని ఉంచాలన్నారు. కాలిన చోట వచ్చే బొబ్బలను చిదిపితే ఇన్ఫెక్షన్ పెరుగుతుందన్నారు. టపాసులు కాల్చే సమయంలో వచ్చే పొగకు ఆస్తమా, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్న రోగులు, గర్భిణీ మహిళలు దూరంగా ఉండాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించని టపాసులు కాల్చాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో పసిపిల్లలు, పిల్లల చెవులలో దూదులు పెట్టాలని, లేనిపక్షంలో లేతగా ఉండే కర్ణభేరి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. కంటికి సంబంధించి ప్రమాదం జరిగినప్పుడు వెంటనే కళ్ళను నీటితో శుభ్రంగా కడగాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో లూజ్ గా ఉండే కాటన్ దుస్తులు, కంటికి గ్లాసులు, కాళ్లకు చెప్పులు ధరించడంతోపాటు పక్కనే నీటి బక్కెట్ ను ఉంచుకోవాలన్నారు. ప్రమాదం జరిగి శరీరంపై మంటలు ఎక్కువ అవుతున్నప్పుడు వాటిపై నీళ్లు పొయ్యరాదని అపోహ సరైంది కాదని, వెంటనే శుభ్రమైన నీటిని పోస్తే మంటలు అదుపులోకి వచ్చి శరీరం లోపలి వరకు కాలకుండా మనిషి బ్రతికే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు పక్కనే ఉండి గమనిస్తూ ఉండాలన్నారు. ప్రమాదం పెద్దదైతే సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం అందజేసే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష అన్నారు.

## ప్రత్తిపాటి శరత్ పుట్టినరోజు సందర్భంగా వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు





గణపవరం (**అక్షర విజేత**): నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తనయులు ప్రత్తిపాటి శరత్ పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ నాయకులు నన్నపనేని టరిష్ ఆధ్వర్యంలో దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వామి మాలధారులకు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమాన్ని ప్రత్తిపాటి వెంకట కుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ పెంట్యాల శేషయ్య, టీడీపీ నాయకులు వలేటి హిమవంతరావు, పెదవల్లి రామారావు, కాట్రూ శ్రీను, సలిసం శ్రీను, గుంటూ కోటి, దొడ్డ చైతన్య, శ్రీనివాసరావు , ముఖ్య నాయకులు, దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్.అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, ఐపీఎస్



నాగార్జున కొండ(**అక్షర విజేత**): పర్యాటకమునకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్.అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, ఐపీఎస్

## రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నూతక్కి కృష్ణ రేఖ ఎన్నిక



మంగళగిరి(**అక్షర విజేత**): సి ఎం డి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దిశెట్టి అజయ్ బాబు మరియు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల రాజాజీ నూతక్క కృష్ణ రేఖను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఎన్నుకోవటం జరిగింది తదనంతరం ప్రకటనలో ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ ముస్లిం దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి రాజ్యాధికారం వైపు సీఎం డి ఎఫ్ ముందుకెళ్లాలని ఆలోచన శక్తితో ఈ సంస్థను స్థాపించడం జరిగిందని దాని ద్వారా ఉభయ రాష్ట్రాల్లో గ్రామ స్థాయి నుండి కమిటీలు వేసి సీఎండీఎఫ్ ను బలోపేతం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని వస్తాపక అధ్యక్షులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రెసిడెంట్ మట్టి ప్రసాద్ ముస్లిం మైనార్టీ నాయకులు యూసఫ్ మాజీ మేయర్ సిరిపురపు గ్రిటన్ కాంద్రు సుధాకర్ క్రిస్టియన్ వెల్ఫేర్ ప్రొడక్షన్స్ ఫోరం అధ్యక్షులు పాస్టర్ పాతూరి సహదేవ్ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు మాచర్ల ఏసోబు తదితర నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## కేజీబీవీ పోతవరం విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక డ్రైవ్.





పోతవరం(**అక్షర విజేత**): చిలకలూరిపేట రూరల్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కే.జీ.బీ.వీ) పోతవరం నందు శనివారం నాడు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జి.సి.డి.ఓ రేవతి, మానసిక ఆరోగ్య నిపుణుడు ఫినెంద్ర కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో విద్యార్థులతో మాట్లాడిన జి.సి.డి.ఓ రేవతి బాలికల మానసిక ఆరోగ్యం ప్రాధాన్యతను వివరించి,మానసిక సమస్యల వల్ల కలిగే ప్రభావాలు,వాటిని ఎలా ఎదుర్కోవాలో వివరించారు.రాబోయే పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ధైర్యంగా,దృష్టి కేంద్రీకరించి, సమయపాలనతో సిద్ధం కావాలని సూచించారు.మానసిక కౌన్సిలర్ ఫినెంద్ర కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను జయించి మానసికంగా ధృడంగా ఎదగాలని సూచించారు. వ్యక్తిగతంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కే.జీ.బీ.వీ. ప్రిన్సిపల్ అర్టిఫున్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కెఎల్ శాట్ శాటిలైట్ల ప్రయోగం సక్సెస్.

వడ్డేశ్వరం(**అక్షర విజేత**): కాన్ శాట్ ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి భూపతి శ్రీనివాసవర్మ, ఎపి డిప్యూటీ స్పీకర్ కె.రాఘురామ కృష్ణం రాజు, కెటఎల్ యు వైస్ చైర్మన్ కోనేరు నిఖిల కార్తికేయన్, విసి సారదివర్మ డాక్టర్ కావ్య తదితరులు నింగిలోకి వెళ్లిన మూడు శాటిలైట్లు. వాతావరణం, గాలిలోని తేమ, నాణ్యత, ఉష్ణోగ్రతల సమతుల్యతల పైన పరిశోధనలకు పునాది.రాకెట్ ప్రయోగం దిశగా అడుగులు వేస్తామంటున్న కెఎల్ యు వైస్ చైర్మన్ కోనేరు నిఖిల కార్తికేయన్.అనుకున్నట్లుగానే కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి రూపొందించిన దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా కెఎల్ యూనివర్శిటీ తలపెట్టిన కెఎల్ జాక్ నింగిలోకి వెళ్లి పరిశోధనలు ప్రారంభించింది. 1-బెలూన్ సహాయంతో మొదటి కెఎల్ జాక్ శాటిలైట్ ను నింగిలోకి పంపారు. అత్యల్ప బరువు కలిగిన విద్యా శాటిలైట్లలో కేఎల్ జాక్ శాటిలైట్ ఒకటి. శనివారం నాడు ఉదయం 5:45 నిముషాలకు కెఎల్ జాక్ శాటిలైట్ ను పీకో బెలూన్ సాయంతో కేంద్ర మంత్రి భూపతి రాజు, వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మలు, విద్యార్థులతో కలిసి నింగిలోకి వదిలారు. కెఎల్ జాక్ శాటిలైట్ గాలి నాణ్యతపై పరిశోధన చేయనున్నట్లు రూపకర్త డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య తెలిపారు. 2- కెఎల్ శాట్ 2 ను ప్లైట్ మోడ్ డ్రోన్ సహాయంతో కేఎల్ శాట్-2 ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించారు. పర్యావరణ సమాచారం సేకరించనున్న కేఎల్ శాట్-2 - వాతావరణ పరిస్థితులు, వాయు నాణ్యతపై అధ్యయనం చేయనుంది. ఎటిసి గన్నవరం ఎయిర్ ట్రిపక్ క్లియరెన్స్ వచ్చాక 6:45 గంటలకు కెఎల్ శాట్ 2 ను ప్లైట్ మోడ్ డ్రోన్ సాయంతో నింగిలోకి పంపారు. నిర్దేశిత కక్ష్యలోకి వెళ్లిన తరువాత కెఎల్ యు విద్యార్థులు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా శాటిలైట్ 1 గంట పాటు నిర్దేశిత కక్ష్యలో భూమి నుండి సుమారు 12 కిలోమీటర్ల ఎత్తులో 60 కిలోమీటర్లు సమాంతరంగా ప్రయాణించి పరిశోధనలు చేసి మళ్లి లాంచ్ ఫ్యాడ్ పైన విజయవంతంగా దిగింది. దీంతో వర్శిటీ ప్రాంగణంలో సంభరంరాలు అంబరాన్నంటాయి. 3- కాన్ శాట్ ల ప్రయోగం విజయవంతం అయింది. కేంద్ర మంత్రి భూపతి రాజు, ఎపి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణం రాజులు, కెఎల్ యు వైస్ చైర్మన్ కోనేరు నిఖిల కార్తికేయన్ లతోకలిసి కాన్ శాట్ ను నింగిలోకి వదిలారు. సర్వత్రా ఉత్కంఠ నడుమ కొనసాగిన ఈ ప్రక్రియ ఎట్టకేలకు విజయవంతం కావడంతో అందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. నింగిలోకి వెళ్లిన కాన్ శాట్ సుమారు 20 నిముషాల పాటు ఆకాశంలోనే విహరిస్తూ కంట్రోల్ సెంటర్ కు ఎప్పటికప్పుడు డేటాను పంపుతూ సుమారు 20 నిముషాల తరువాత మళ్లీ లాంచ్ ఫ్యాడ్ వద్ద విజయవంతంగా దిగింది. దీంతో ప్రేక్షకులు, ఆచార్యులు, విద్యార్థుల కరతాళ ధ్వనులతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది.





### అంతా అనుకున్నట్లుగానే..

పరిశోధకులు ముందుగా చెప్పినట్లుగానే సుమారు గాలిలో గంటన్నర పాటు ప్రయాణించిన కెఎల్ శాట్ 2 భూమి గురుత్వాకర్షణ దాటుకుని సుమారు 12 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. అక్కడ నుండి సుమారు 60 కిలోమీటర్ల దూరం ప్రయాణం చూస్తూ వాతావరణంలోని మార్పులు, ఓజోన్ పొర గురించిన వివరాలను సేకరిస్తూ ప్రయాణాన్ని కొనసాగించింది. సుమారు గంటసేపటి తరువాత తిరిగి లాంచ్ ప్యాడ్ వద్దకు చేరుకుని అందరినీ ఆశ్యర్యంలో



ముంచెత్తింది. రూపకర్త డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య వెల్లడించారు. గన్నవరం, చెన్నై ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతితో ఈ ప్రయోగం చేసినట్లు పేర్కొన్నారు.

### కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ

ఈ సందర్భంగా కెఎల్ వర్శిటీ విద్యార్థులు రూపొందించిన శాటిలైట్ ను తాను లాంచ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. కెఎల్ యూనివర్శిటీ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ నెల 27న ఉత్తర ప్రదేశ్ లో జరగనున్న మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ పోటీల్లో కెఎల్ యూనివర్శిటీ విద్యార్థులు రూపొందించిన కాన్ శాట్ ఉపగ్రహం ఏపీ నుంచి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ప్రతి కళాశాల ఒక ప్రయోగశాలగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి యూనివర్సిటీలో ప్రయోగాలు జరగాలన్నారు. టెక్నాలజీలో అనేక దేశాలతో భారత్ పోటీపడుతోందన్నారు. 2047కల్లా మన దేశంలో స్వదేశీ పరిజ్ఞానంతోనే అన్ని రకాల టెక్నాలజీలను మన దేశం అందించాలనే లక్ష్యంతో పలు యూనివర్శిటీలకు ఇస్రో నిధులను కేటాయిస్తూ పరిశోధనలను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు 2047 నాటికి మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ పేరుతో ప్రధాని మోదీ స్వదేశీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ స్థాయిలో కెఎల్ యూనివర్శిటీ పరిశోధనలు చేస్తున్నట్లు అభినందించారు.

### ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ

కేఎల్ యూనివర్సిటీ భవిష్యత్ లో దేశంలో ప్రముఖ యూనివర్సిటీగా,వెలుగొందుతుందన్నారు. ఒకేసారి 3 శాటిలైట్లను ప్రయోగించడం చాలా గర్వంగా ఉందన్నారు. ప్రధాని మోదీ చొరవతో శాస్త్ర సాంకేతికత అభివృద్ధి చెందుతోందన్నారు. గతంలో ఇతర దేశాల ఉపగ్రహాలను నాసాతయారు చేసేదని , ఇప్పుడు నాసా కంటే కూడా తక్కు వ ఖర్చుతో ఇస్రో తయారు చేసి ప్రపంచ దేశాలకు దీటైన టెక్నాలజీని అందిస్తుందని అన్నారు.విద్యార్థులు పరిశోధనలు చేసి దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి ప్రకటించిన ఆత్మనిర్భర్ లో బాగంగా కెఎల్ యు విద్యార్థులు రూపొందించిన కెఎల్ శాట్ 2 ఈ నెల 27న ఉత్తర ప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి నానో శాటిలైట్ పోటీలకు కెఎల్ యు విద్యార్థులు ఎంపక కావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఉపగ్రహానికి రూపకల్పన చేసిన బృంద సభ్యులను, విద్యార్థులను వర్శిటీ వైస్ చైర్మన్ కోనేరు నిఖిల కార్తికేయన్, వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, పరిశోధన, అభివృద్ధి డీన్ డాక్టర్ బిటిపి.మాధవ్, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు అభినందించారు.

# ఐవీఆర్ఎస్ కాల్స్‌తో వైయస్ఆర్‌సీపీపై విష ప్రచారం

**నకిలీ మద్యం దందాపై చంద్రబాబు**
**దిగజారుడు రాజకీయం**
**ప్రజలకు నిజాలు తెలియాలంటే సీబీఐ విచారణ**
**ఎందుకు కోరడం లేదు?**
**చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన**
**మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు**

తాడేపల్లి-(**అక్షర విజేత**): తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు వివేకా హత్యతో లింక్ చేస్తూ నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారం ప్రజలను డైవర్ట్ చేసేందుకు చంద్రబాబు మార్క్ గిమ్మిక్కులు ఫోన్ కాల్స్ చేయిస్తూ ప్రభుత్వంపై కుట్ర అంటూ ముసలికన్నీరు ఇదే నిజమైతే సీబీఐ దర్యాప్తును ఎన్నిసార్లు అడిగినా ఎందుకు స్పందించడం లేదు రాజకీయాల్లో ఇంత నికృష్ట పనులు ఒక్క చంద్రబాబు మాత్రమే చేయగలడు మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ప్రభుత్వ పెద్దల ప్రోత్సహంతో నకిలీ మద్యం దందాలో టీడీపీ నేతలు అడ్డంగా దొరికిపోవడంతో, ప్రజల దృష్టిని మళ్ళించేందుకు ఐవీఆర్ఎస్ కాల్స్‌తో వైయస్ఆర్‌సీపీపై తప్పుడు ప్రచారానికి చంద్రబాబు తెగబడ్డారని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వివేకా హత్యతో లింక్ చేస్తూ, నకిలీ మద్యం దందాపై ప్రజలకు ఐవీఆర్ఎస్ కాల్స్ చేయిస్తున్న చంద్రబాబుకు నిజంగా దీనిపై వాస్తవాలు వెల్లడి కావాలంటే సీబీఐ విచారణ కోరడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఈ దందాలో కిలారు రాజేష్, నారా లోకేష్‌ల దోపడీ వ్యవహారం బయటపడుతుందని చంద్రబాబు కంగారు పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే చంద్రబాబు నేతృత్వం లోని ప్రభుత్వం నకిలీ మద్యం రాకెట్‌ను ప్రోత్సహిస్తూ మద్యం దుకాణాలు, బార్లు, బెల్ట్‌షాప్‌ల ద్వారా పెద్ద ఎత్తున అమ్ముతోంది. ఈ విషయం కాస్తా బయటపడిపోవడం, ఈ నకిలీ మద్యం దందా వెనుక ఉన్న టీడీపీ నేతల పేర్లు వెలుగులోకి రావడంతో ప్రజలు తెలుగుదేశం పార్టీని అసహ్యించుకుంటున్నారు. దీని నుంచి బయటపడటానికి సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌ను తెరమీదికి తీసుకువచ్చి, వైయస్ఆర్‌సీపీకి ఆ బురద అందించేందుకు సిద్దమయ్యాడు. అందులో భాగంగానే నిందితుడు జనార్ధన్‌తో మాజీ మంత్రి జోగి రమేష్‌పై తప్పుడు ఆరోపణలు చేయించాడు. ఈ విషయాలను ప్రజలు నమ్మడం లేదని తెలిసి, పదేపదే ఈ నిందను వైయస్ఆర్‌సీపీపై మోపుతూ పెద్ద ఎత్తన ప్రచారం చేయించేందుకు తెగబడ్డాడు. దీనిలో భాగంగా ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజలకు ఫోన్లు చేయించి, ముందుగా రికార్డు చేసిన మెసేజ్‌ను వారి మెదళ్ళలో జొప్పించేందుకు దిగజారుడు రాజకీయం చేస్తున్నాడు.

### ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేయడంలో చంద్రబాబు దిట్ట

గత ఎన్నికలకు ముందు కూడా ఇలాగే ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా 'మీ భూమిని వైయస్ జగన్ లాగేసుకుంటున్నారు, మీ భూములకు రక్షణ లేదంటూ' ఒక ఫేక్ న్యూస్‌ను విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిపొందారు. తిరిగి ఇప్పుడు టీడీపీ కార్యాలయం నుంచి ప్రజలకు మళ్ళీ అటువంటి ఐవీఆర్ఎస్ కాల్స్ చేయిస్తున్నాడు. నకిలీ మద్యం దందాలో కీలక నిందితుడు జనార్ధన్‌రావు వాయిస్‌తో ఉన్న ఐవీఆర్ఎస్ కాల్స్‌లో జోగి రమేష్‌పై చేసిన ఆరోపణలను వినిపిస్తూ, నకిలీ మద్యం



అంతా కూడా వైయస్ఆర్‌సీపీ వారే చేశారనే ఫేక్ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. (టీడీపీ నేతలు చేయిస్తున్న ఐవీఆర్ఎస్ కాల్స్ ఆడియోను ప్రదర్శించారు) తెలుగుదేశంకు ఈ నకిలీ మద్యం దందాతో సంబంధం లేకపోతే ఎందుకు పనిగట్టుకుని పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేసి ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా జనార్ధన్ వాయిస్‌తో జోగి రమేష్ పేరు చెప్పిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి.

### నాణ్యమైన లిక్కర్ అంటూ నకిలీ లిక్కర్ ఇస్తున్నాడు

ప్రజాస్వామ్యంలో ఇటువంటి నికృష్టపు రాజకీయాలు ఒక్క చంద్రబాబు తప్ప మరెవ్వరూ చేయలేదు. చంద్రబాబు పేరు చెబితే నేడు ప్రజలకు నకిలీ మద్యం దందానే గుర్తుకు వస్తోంది. మందుబాబులకు నాణ్యమైన మద్యంను ఇస్తానంటూ ఎన్నికలకు ముందు హామీలు గుప్పించాడు. ప్రభుత్వ ఆధీనంలోని మద్యంను ప్రైవేటువారి చేతికి ఇస్తే ఇలాంటి దారుణాలే జరుగుతాయని అందరికీ తెలుసు. గత తెలుగుదేశం ప్రభుత్వంలోనూ నకిలీమద్యం తాగి అనేక మంది చనిపోయారు. నేడు అధికారంలోకి రాగానే చంద్రబాబు తన నకిలీ మద్యం దందాను ప్రారంభించాడు. నాణ్యమైన మద్యం, తక్కువ రేటుకు ఇస్తానంటూ హామీలు ఇస్తే మద్యం తాగే అలవాటు ఉన్న వారు చంద్రబాబు మాటలపై ఎంతో ఆశలు పెంచుకున్నారు. కానీ నేడు నాణ్యమైన మద్యం సంగతి పక్కకుపెట్టి, నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమ స్థాయికి తీసుకువచ్చాడు. ఈ విషయం ప్రజల ముందు బయటపడిపోవడంతో, దాని నుంచి బయట పడేందుకు తన హయాంలోనే జరిగిన వివేకా హత్యకేసు, సీబీఐ విచారణలో ఉన్న ఆ కేసుపైన కూడా తప్పుడు వక్రీకరణలు చేస్తూ ఐవీఆర్ఎస్ కాల్స్ చేయిస్తున్నాడు. ఇటువంటి ఐవీఆర్ఎస్ కాల్స్ చేసే బదులు నకిలీ మద్యం దందాపై సీబీఐ విచారణ జరిపించాలని చంద్రబాబు కోరాలని డిమాండ్ చేస్తున్నాం. చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. వివేకా హత్యకేసు ఇప్పటికే సీబీఐ పరిధిలో ఉంది. నకిలీ మద్యంను, వివేకా హత్య కేసును ఎలా ముడిపెడతారు? ప్రజలను పక్కదోవ పట్టించేందుకే ఇటువంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు. నకిలీ మద్యం ఏ షాప్‌ల్లో ఉందో ప్రజలను ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అడగాలి. చంద్రబాబు నకిలీ మద్యం తాగి చనిపోయిన ప్రతి ప్రాణం ఉసురు ఆయనకు తగిలితీరుతుంది.

### చంద్రబాబూ.. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాండి

ఐవీఆర్ఎస్ కాల్స్‌లో తప్పుడు ప్రచారాలు మాని%ూ% మీకు ధైర్యం, నిజాయితీ ఉంటే మేం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి. నారా లోకేష్‌తో అయినా చెప్పించండి. నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీలు బయటపడ్డ తర్వాత మీరెన్ని షాపుల్లో తనిఖీలు చేశారు? ఎన్ని నకిలీ లిక్కర్ బాటిళ్లు పట్టుకున్నారు? ఏయే షాపుల్లో గుర్తించారు? నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీల నుంచి సరఫరా చైన్ ఏంటి? ఎవరెవరు వాటిని కొన్నారు? ఏయే లిక్కర్ షాపులు అమ్మాయి? ఎక్కడెక్కడ బెల్టుషాపులకు సప్లై అయ్యాయి? ఇది బయటకు రావడం లేదంటే.. ఇదంతా మీరు నడిపించిన మాఫియా కదా? అద్దేపల్లి జనార్ధన్‌ను మీరు రప్పించారా? తనే వచ్చాడా? తాను వస్తున్నట్టుగా మీకు తెలిస్తే.. ముంబై వెళ్లి ఎందుకు అరెస్టు చేయలేదు? అంతకుముందు రెడ్‌కార్నర్ నోటీసు ఎందుకు జారీచేయలేదు? పరస్పర సహకార ఒప్పందం వెనుక మతలబు ఏమిటో చెప్పాలి.

### అద్దేపల్లి జనార్ధన్ ఫోన్ ఎక్కడ ఉంది?

అద్దేపల్లి జనార్దన్ తన ఫోను ముంబైలో పోయిందని చెప్పారు. ఆ ఫోన్‌లో జోగిరమేష్‌తో చాట్ చేసినట్టుగా మరోవైపు లీక్ చేయించారు. పోయిన ఫోన్ నుంచి చాటింగ్ స్క్రీన్ షాట్ ఎలా బయటకు తీశారు? ఇదెలా సాధ్యమైంది? జనార్దన్‌ను ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేశారు. జనార్దన్ లాయర్ల సమక్షంలో అదుపులోకి తీసుకున్నారు. మరి మీ కస్టడీలో ఉన్నప్పుడు జనార్దన్ ఎలా వీడియో తీసుకున్నాడు? ఆ వీడియోను ఎలా బయటకు పంపగలిగాడు? అదీ అతనికి ఫోన్‌లేకుండా? ఈ మాయా మర్మం ఏంటి మహానుభావా? నకిలీ మద్యం కేసులో తంబళ్లపల్లె నుంచి పోటీచేసిన మీ పార్టీ నాయకుడు జయచందరారెడ్డి తనకు లిక్కర్ వ్యాపారాలు ఉన్నాయని, ఆఫ్రికాలో ఉన్నాయని నేరుగా అఫిడవిట్‌లో పెట్టారు. మీకు ఇవన్నీ తెలిసే గత ఎన్నికల్లో టిక్కెట్టు ఇచ్చిన మాట వాస్తవం కాదా? దీనికోసం సీనియర్, మాజీ ఎమ్మెల్యే అయిన శంకర్‌యాదవ్‌ను నట్టేటా ముంచిన మాట వాస్తవం కాదా? ఈ టిక్కెట్లు ఇవ్వడానికి నడిచిన క్యాష్%ూ% సూట్‌కేస్%ూ% రాజేష్.. లోకేష్.. వ్యవహారం మీద మీకు విచారణ చేసే దమ్ము ఉందా? నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీ అక్టోబరు 3న బయటపడితే ఇవ్వాళ్టికి 16 రోజులు అయ్యింది. ఇప్పటికీ జయంద్రారెడ్డికి రెడ్ కార్నర్ నోటీసు ఇవ్వలేదు. రెడ్‌కార్నర్ నోటీసు జారీచేయలేదు. పాస్ పోర్టు రద్దు చేయాలంటూ మీ జేబులో సిట్ దరఖాస్తు కూడా చేయలేదు. కారణం ఏంటో%ూ%? స్తుతి మెత్తని, సానుకూలత పద్ధతులు ఎందుకు? మీకు మీకు ఉన్న ఒప్పందాలు ఏంటి?

### కిలారు రాజేష్, లోకేష్‌ల గుట్టు భయటపడుతుందని భయం

జయచంద్రారెడ్డి బావమరిది గిరిధర్‌రెడ్డి, పీఏ రాజేష్‌లనుకూడా ఎందుకు పట్టుకోలేకపోయారు? నన్ను ఇబ్బందిపెడితే కిలారు రాజేష్, లోకేష్‌ల గట్టువిప్పుతానని జయంద్రారెడ్డి మీకు గట్టి హెచ్చరిక పంపినట్టుగా తెలుస్తోంది. ఈ స్టోరీపై కాస్త స్పందిస్తారా? కనీసం లోకేష్ అయినా మాట్లాడతాడా? మీ నకిలీ మద్యం అమ్మకానికి అడ్డురాకుండా మీరు అద్భుతమంటూ ప్రచారం చేసిన రూ.99ల లిక్కర్ సప్లైని తగ్గించేశారు. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ అద్భుతమైన ఈ రూ.99ల సరుకు ఎంత అమ్మారు? నెలల వారీగా వివరాలు బయటపెట్టగలరా? మీరు డాష్‌బోర్డు సీఎం కదా? కనీసం ఆ ముఖేష్‌కుమార్ మీనా కైనా చెప్పండి. పాపం మిమ్మల్ని కవర్ చేయలేక, ఆయన్ని ఆయన కాపాడుకోలేక తెగ ఇబ్బందిపడుతున్నాడు. దీంతోపాటు గతంలో ఉన్న బ్రాండ్లు, వాటి రేట్లు, ఇప్పుడున్న బ్రాండ్లు వాటి రేట్లు, మీరు కొత్త పాలసీ తెచ్చిన తర్వాత నెలవారీగా వాటి విక్రయాలు, అలాగే ఆయా డిస్టలరీలకు ఇచ్చిన ఆర్డులు, వాటి నుంచి సప్లై, చెల్లించిన మొత్తాలు.. ఇవి బయటపెడితే బాగుంటుంది. మీరు బయటపెట్టకపోయినా ఎలాగూ.. మేం వచ్చాక బయటపెడతాం. అందులో సందేహం లేదు. చంద్రబాబూ.. రూల్ ప్రకారం బార్లకు సెపరేట్‌గా, లిక్కర్ షాపులకు సెపరేట్‌గా మందును సప్లై చేయాలి. కాని, బార్లు ఏవీకూడా ఆర్డర్లు పెట్టుండా నేరుగా లిక్కర్ షాపుల నుంచి తెచ్చి అమ్మేస్తున్నారు. ఇందులో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, కిలారు రాజేష్‌కి, తద్వారా లోకేష్‌కి వాటాలు అందుతున్న విషయం వాస్తవం కాదా?

## ప్రభుత్వ రాయితీలు... ప్రోత్సాహకాలతో నేతన్నలు ఆర్థికంగా వృద్ధి చెందాలి : మాజీ మంత్రి ప్రత్తిపాటి.

చిలకలూరిపేట (**అక్షర విజేత**): ఉత్తమ పనితీరు.. నైపుణ్యంతో నేత కార్మికులు.. చిలకలూరిపేట చేనేతకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి. ఒక్కొక్కరికీ రూ.60వేల చొప్పున 37మంది చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి, కూటమి నేతలు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను నేతపనివారు సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సదాశయంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నాయనే వాస్తవాన్ని చేనేత కార్మికులు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కుల్ని అందించారు. నేత పనిలో ప్రభుత్వ సాయంతో శిక్షణ పొంది, చేనేత ఉత్పత్తులు తయారుచేస్తున్న 37 మందికి ఒక్కొక్కరికీ రూ.60వేల విలువైన చెక్కుల్నికూటమినాయకులతో కలిసి కార్మికులకు అందచేసిన ప్రత్తిపాటి..అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలతో సొంతగా యూనిట్లు ఏర్పాటుచేసి, నేత పనిలో రాణించాలని, తమ నైపుణ్యంతో



రాష్ట్రం గర్వించేస్థాయిలో చిలకలూరిపేట చేనేతకు గుర్తింపు తీసుకురావాలని ప్రత్తిపాటి కార్మికులకు సూచించారు. ప్రభుత్వ రాయితీలు దుర్వినియోగం చేస్తే



దాని ప్రభావం అందరిపై పడుతుందనే నిజాన్ని నేతకార్మికులు గ్రహించాలన్నారు. నేతపనిలో సాంకేతిక పరిజ్ఞానం మేళవించాలని, అప్పుడే పని సులభమై.. ఉత్పత్తి అధికమవుతుందన్నారు. ఉత్తమ పనితీరుతో మంచి ఫలితాలు సాధిస్తే.. బ్యాంకులు కూడా నేత కార్మికులకు విరివిగా రుణాలిస్తాయని, అప్పుడు ప్రభుత్వాల సాయం లేకుండానే వారు రాణించవచ్చని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, ఇనగంటి జగదీష్ , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రంజిత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, సామమూర్తి, అధికారులు ఏడి సాయి ప్రసాద్, డివో ఉమ మహేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాక్షన్ ప్లాన్ పై శాఖా ధిపతులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ విప్ దివ్య.




కోట నందూరు (అక్షర విజేత): కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం అవకాశాలను అందిపుచ్చుకుని తన విజన్ తో తుని నియోజకవర్గ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రభుత్వ విఫ్ యనమల దివ్య స్వర్ణ తుని 2047 విజన్ ప్రణాళికలపై కసరత్తు ముమ్మరం చేసారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ తో స్వర్ణ ఆంధ్ర 2047 స్ఫూర్తితో ఎమ్మెల్యే యనమల దివ్య తుని నియోజకవర్గం అద్వతీయ ప్రగతి వైపు దూసుకెళ్ళేందుకు యాక్షన్ ప్లాన్ రూపకల్పనలో మమేకమైయ్యారు.పేదిరికం లేని నీవు సమాజం స్థాపన, అన్ని వర్గాల ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై భవిష్యత్ బంగారమయ్యే ప్రణాళికలను ఎమ్మెల్యే యనమల దివ్య సిద్ధం చేస్తున్నారు.సీఎం చంద్రబాబు లక్ష్య సాధనలో స్వర్ణ తుని 2047 దిశగా అడుగులు పడుతున్నాయి. ఈనేపథ్యంలో ఇవాళ తుని మండల పరిషత్ కార్యాలయానికి సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి విచ్చేసిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్యకు అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికారు.అనంతరం స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, ఎంపీపీ బొప్పన రాము లతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు.అనంతరం తుని నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ ఆఫీసును ప్రారంభించి పలు విభాగాలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నోడల్ అధికారి శ్రీధర్ తో కలిసి స్వర్ణతుని 2047 యాక్షన్ ప్లాన్ పై శాఖాధిపతులతో ఎమ్మెల్యే యనమల దివ్య ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.శాఖల వారీగా యాక్షన్ ప్లాన్లును సమీక్షించిన ఆమె అధికారుల పనితీరును ప్రశంసించారు అన్ని శాఖల సమన్వయంతో పని చేసి లక్ష్య సాధనకు చేరువ కావాలన్నారు.మూడు మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీవో లు , హౌసింగ్, మున్సిపల్ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు .




## విశ్వసనీయతే సమాజంలో పాత్రికేయుల గౌరవాన్ని పెంచుతుంది.

**జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు సభలో శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు.**



రాయదుర్గం (అక్షర విజేత): విశ్వసనీయత సమాజంలో జర్నలిస్టుల గౌరవాన్ని పెంచుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. రాయదుర్గం పట్టణంలో రెండు రోజులుగా జరుగుతున్న జర్నలిస్టుల శిక్షణా (పునఃశ్చరణ) తరగతులు శనివారం ముగిసాయి. ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో జర్నలిస్టులను ఉద్దేశించి కాలవ మాట్లాడుతూ... చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసే వారికి సమాజంలో తప్పక విలువ గౌరవం ఉంటుందన్నారు. వాటిని సంపాదించడం కేవలం ఒకటి రెండు రోజుల్లో జరిగే పని కాదన్నారు. నిరంతర కృషి పట్టుదల శ్రమించే గుణం అవసరమని స్పష్టం చేశారు. అలాంటి వారు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి అవకాశం లభిస్తుందన్నారు. సమకాలిన పరిస్థితులు అంశాలను జర్నలిస్టులు తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. విషయ పరిజ్ఞానం విలువలతో కూడిన జర్నలిజన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. గ్రామీణ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతంలో జర్నలిస్టుల ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సాధారణంగా జిల్లా కేంద్రం ఇతరాత్ర పట్టణ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులకు ఉన్నతాధికారులతో కలుసుకొనే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వారి ద్వారా తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుందన్నారు. రాయదుర్గం లాంటి మారుమూల ప్రాంతంలో అలాంటి అవకాశాలు చాలా తక్కువన్నారు. ఇలాంటి ప్రాంతాల్లో తరచుగా శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా గ్రామీణ విలేకరులలో విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. అందుకోసం కృషి చేస్తున్న జర్నలిస్టు యూనియన్ నాయకులను పేరుపేరునా ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు తమ సమస్యలను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా జర్నలిస్టులకు పక్క ఇంటి నిర్మాణం హెల్త్ స్కీం అక్రిడేషన్ల మంజూరు మాజీ జర్నలిస్టులకు పెన్షన్ పథకం తదితర అంశాలను ప్రస్తావించారు. వీటి గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర సమాచార పౌర సంబంధల శాఖ మంత్రి పార్థసారధిలతో చర్చిస్తానని కాలవ జర్నలిస్ట్ మిత్రులకు హామీ ఇచ్చారు.




## బతుకమ్మ సంబురం ఏమాయె?

తెలంగాణ సాధన పోరాటంలో బతుకమ్మ ఓ ఆయుధమైంది. ఈ నేల ఆడపడుచులంతా బతుకమ్మను ఎత్తుకొని ‘ఉయ్యాలో ఉయ్యాలో’ అంటూ తమ మనసులోని కాంక్షలను ఆటపాటల్లో వ్యక్తం చేసి ‘మా బతుకులు వేరు, మా సంస్కృతి వేరు’ అని లోకానికి చాటిచెప్పారు. అప్పటి వరకు ప్రజల్లో వేడుకలా సాగిన బతుకమ్మ స్వరాష్ట్రం సాకారంతో ప్రభుత్వంలో భాగమైంది, ఓ బాధ్యత అయింది. తెలంగాణ తల్లి విగ్రహంలో సింగారమైంది. మహిళల రుణం తీర్చుకొనే విధంగా నాటి ప్రభుత్వం బతుకమ్మ పండుగ నాడు కొత్త రాష్ట్రంలో మహిళలందరూ కొత్త బట్టలతో సంబరాలు చేసుకోవాలని ఉచిత చీరల పంపిణీని ఆరంభించింది. 2017లో మొదలైన బతుకమ్మ చీరల పథకం ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలోని నేతన్నలకు లాభసాటి వ్యాపారంతో పాటు అమ్మలక్కలకు ఆసరాగా నిలిచినట్టయింది. ఆనాటి నుంచి కనీస వయసు 18 ఏండ్లున్న ప్రతి ఆడపడుచుకు రేషన్‌కార్డు ఆధారంగా పండుగ వేళ చీరలు అందజేసింది. ఈ పథకం ద్వారా కోటి చీరల ఉత్పత్తి కోసం మగ్గాలకు పని దొరికింది. ప్రతి సంవత్సరం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.350 కోట్లు చేనేత సంఘాలకు అందజేసేది. వీటితో పాటు బడి పిల్లలకు రెండు జతల యూనిఫామ్‌లు ఉచితంగా అందజేయడంతో నేతన్నలకు మరింత ఉపాధి కల్పన జరిగింది. చేనేత, పవర్‌లూమ్, పాలిస్టర్ బట్టల పరిశ్రమకు ప్రభుత్వం ఏటా రూ.550 కోట్ల దాకా అందించడంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులొచ్చాయి. అలా బతుకమ్మ చీరల పథకం రెండు రకాల ప్రయోజనాలను సాధించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో బతుకమ్మ చీరల పథకానికి గ్రహణం పట్టినట్టయింది. 2024లో బతుకమ్మ చీరల సంగతే మరిచిపోయింది. ‘వచ్చే సంవత్సరం చూద్దాం లే’ అని దాటవేసి, ఈ సారి కూడా బతుకమ్మ చీరల ముచ్చట మంత్రులు, అధికారుల తర్జనభర్జనల వద్దే ఆగిపోయింది. ఫిబ్రవరిలోనే రూ.380 కోట్లను చీరల తయారీ కోసం కేటాయించినట్టు వార్తలు వచ్చాయి. పండుగ ముందు నుంచి ఇప్పుడు, అప్పుడు అంటూ ప్రభుత్వ ప్రకటనలే తప్ప సమయానికి చీరలు మాత్రం ఆడపడుచులకు అందలేదు. ఈ పండుగకు ఒకటి కాదు, రెండు చీరలు ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కల్లలయ్యాయి. అయితే బతుకమ్మ కానుకగా ఇందిరా మహిళా శక్తి పేరుతో ఆడపడుచులకు చీరల పంపిణీ చేయనున్నట్టు ఈ మధ్య ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందిరాగాంధీ బొమ్మతో కవర్లు తయారైన సమాచారం కూడా పత్రికల్లో వచ్చింది. ‘ఇదిగో ఇస్తున్నాం’ అనేలా మంత్రుల ప్రకటనలు కూడా వెలువడ్డాయి. అయితే ప్రభుత్వం ముందస్తుగా నేతన్నలకు ఆర్డర్లు, అడ్వాన్సులు ఇవ్వకపోవడంతో వారు సమయానికి చీరలను అందించలేకపోయారు. పంతులు వచ్చే దాకా పండుగ ఆగుతుందా అన్నట్టు సమయానికి పండుగ రానే వచ్చింది. ఆడపడుచులకు సర్కారు చీర, సారె అందకుండానే వెళ్లిపోయింది. చీరలు సిద్ధం కాకపోవడంతో పంపిణీ వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం చల్లగా ప్రకటించింది. అయితే ప్రభుత్వం ఆలోచన మరోలా ఉంది. ఈ పథకానికి కాంగ్రెస్ ముద్రవేయాలని కుట్ర చేసింది. ఇందిరాగాంధీ జయంతి అయిన నవంబర్ 19 నాడు ఈ చీరల పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్ణయం తీసుకున్నది. తెలంగాణ ప్రజల ఆరాధ్య బతుకమ్మ స్థానంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీని చేర్చే ఈ నిర్ణయం పూర్తిగా అభ్యంతరకరమైనదే. బతుకమ్మ చీరల పంపిణీకి ఒక సందర్భం, అర్థం ఉంది. వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ బతుకమ్మ పండుగకు ముందు తెలంగాణ ఆడపడుచులకు అందజేయవలసిందే. అది తెలంగాణ ఉద్యమంలో నడుం బిగించిన మహిళా శక్తి రుణం తీర్చుకునే వాయినమే. అందులో ఎలాంటి మార్పు జరిగినా అది తెలంగాణ అస్తిత్వానికే అవమానకరం. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ఇందిరమ్మ పేరిట ఏమైనా ఇవ్వాలనుకుంటే అందుకు మరో కొత్త పథకాన్ని రచించుకోవచ్చు. బతుకమ్మ పేరిట ఉన్న చీరల పంపిణీ పథకం పేరు మార్పును ప్రజలు ఒప్పుకోరు. మరో విషయమేమిటంటే ప్రజలు తమకు ఇష్టమైన రోజున పండుగ చేసుకుంటారు, కొత్త బట్టలు వేసుకుంటారు. కానీ ఈ విషయంలో ప్రభుత్వ హుకుం ఉండకూడదు. బతుకమ్మను వదిలేసి తెలంగాణ మహిళలు ఇందిరమ్మ పుట్టిన రోజున కొత్త బట్టలు కట్టుకోవాలనడంలో ఓ బానిస భావన ఉంది. అది ఆ పార్టీవారికే పరిమితం అవ్వాలే తప్ప, ప్రజలపై రుద్దవద్దు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి బతుకమ్మ పండుగకు కోటి మంది మహిళలు కొత్త చీరలు అందుకున్నారు. రేషన్‌కార్డు ఆధారంగా వాటి పంపిణీ జరిగేది. ఇప్పుడు కేవలం స్వయం సహాయ సంఘాల సభ్యులకే చీరలు అందిస్తామని సెప్టెంబర్ 9న ఓ సభలో సీఎం రేవంత్ ప్రకటించారు. రాష్ట్రం మొత్తంలో ఆయా సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులున్నారు. ఈ లెక్కన రాష్ట్రంలోని కోటి మంది మహిళల్లో 35 లక్షల మంది చీరలకు నోచుకోరు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరంభించిన అన్ని సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచినట్టే ఈ పథకాన్ని కూడా కాంగ్రెస్ మోసానికి గురవుతున్నది. సిరిసిల్లలోని నేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తామన్న హామీ ఉత్తదే అయింది. పథకాల అమలు, హామీల సాకారం ఎలా ఉన్నా ఇందిరమ్మ

# సూర్య ఘర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్దాం.

**రాయదుర్గం సమావేశంలో**

**శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు.**

రాయదుర్గంఅక్షర విజేత :సూర్య శక్తిని ఉపయోగించుకొని విద్యుత్తు ఉత్పత్తి చేసుకునే అవకాశాన్ని “సూర్యా ఘర్” కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. వినియోగదారులకు భారీ రాయితీలు ప్రోత్సాహకాలు అందిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంకల్పించిందన్నారు. రాయదుర్గం పట్టణంలో విద్యుత్




శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సూర్య ఘర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర కార్యక్రమానికి తగిన ప్రోత్సాహన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూ ముందుకు తీసుకెళ్లడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. ఈ కార్యక్రమ ప్రాధాన్యత ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్యంగా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమ




భాగస్వాములు ప్రధాన భూమిక పోషించాల్సి ఉందన్నారు. తాను కూడా ఈ అంశాన్ని ప్రముఖంగా ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తానన్నారు. పేద, దిగువ, మధ్యతరగతి ప్రజానీకానికి ఈ పథకం ఎంతో విలువైనదన్నారు. సూర్యుని ద్వారా లభించే ఎండను విద్యుత్ శక్తిగా మార్చుకొని ఇంటి అవసరాలకు సరిపడ విద్యుత్తు ఉపయోగించుకోవచ్చన్నారు. రూఫ్ టాప్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుతో ఇంటి లోపల సాధారణ ఉష్ణోగ్రత నాలుగు నుంచి ఐదు డిగ్రీల వరకు తగ్గుతుందన్నారు. అలాగే విద్యుత్ సొంతంగా తయారు చేసుకోవడం వల్ల కరెంటు బిల్లు కట్టాల్సిన పని ఉండదని తెలియజేశారు. ఒక కిలో వాట్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన సోలార్ పరికరాల ఏర్పాటుకుపై ప్రభుత్వం రూ.30వేల సబ్సిడీ అందిస్తోందన్నారు. రెండు కిలోవాట్స్ పై రూ.60వేలు, మూడు కిలోవాట్స్ పై రూ.78,000 చొప్పున సబ్సిడీ ఇస్తోందన్నారు. దాంతో పాటు బ్యాంకుల ద్వారా కూడా పూర్తి రుణాన్ని ఇప్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాలకు రాష్ట్రం అదనంగా రూ.20వేల సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఉచితంగా ప్రభుత్వమే భరించే విధంగా నిర్ణయం తీసుకుందన్నారు. ఎన్ని రకాల రాయితీలు, ప్రోత్సహకాలు అందిస్తున్న ఈ కార్యక్రమాన్ని అధిక శాతం ప్రజలు ఉపయోగించుకునేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఇప్పటి వరకు కేవలం సుమారు 3వేల యూనిట్లు మాత్రమే మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి ప్రతి గ్రామంలో కనీసం 10 నుండి 20 ఇళ్లకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వాటి ప్రయోజనాలను కళ్లారా చూసిన వారంతా ఆసక్తి చూపే అవకాశం ఉందన్నారు. ఆ విధంగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వాటి అద్భుతమైన ఫలితాలను ప్రజలకు చేరువచేసే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు మండల కన్వీనర్ కురుబ హనుమంతు నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమకేసులపై జర్నలిస్టుల ఆగ్రహం

**పత్రికా స్వేచ్ఛపై దాడి తగదంటూ ఆందోళన.**

**పాత్రికేయులపై వేధింపులు అపాలంటూ డిమాండ్.**

**మంగళగిరిలో అధికారులకు వినతిపత్రం అందజేత.**




మంగళగిరి-అక్షర విజేత : అక్షరానికి అండగా, సత్యానికి తోడుగా పాత్రికేయ వర్గాలు అడుగు కదిపాయి. అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెస్తున్న ‘ సాక్షి’ పై కూటమి సర్కార్ జులుంపై కలం వీరులు కన్నెర్రచేశారు. అక్రమ కేసులతో పాత్రికేయులను భయపెట్టలేరని అన్నారు.పోలీసులను ఉసిగొల్పి వేధించడాన్ని తప్పుబట్టారు. సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయరెడ్డిపై పలువురు రిపోర్టర్లపైన తరచు విచారణలో ఆధారాలు ఇవ్వాలంటూ వేధించడాన్ని జర్నలిస్టులు దుయ్యబట్టారు.పాత్రికేయులపై వేధింపులు ఆపాలంటూ డిమాండ్ చేశారు.తీరు మార్చకపోతే జర్నలిస్టు సంఘాలు ఏకమై ప్రజా సంఘాలతో కలసి పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళగిరి నియోజకవర్గ కేంద్రమైన మంగళగిరి నగరంలో శనివారం



జర్నలిస్టులు మీడియా స్వేచ్చను హరిస్తున్న సర్కార్ పై గర్జించారు. నగర పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నిరసనలో మీడియాపై దాడి సిగ్గు సిగ్గు... పత్రికా స్వేచ్చను కాపాడాలి... పోలీసుల జులుం నశించాలి... సర్కార్ కక్షసాధింపు చర్యలు ఆపాలి అంటూ ప్లకార్డులు



ప్రదర్శించారు.అనంతరం నినాదాలతో గౌతమబుద్ధ రోడ్ మీదుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ అంకారావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాపక్షంగా నిలిచే పత్రికల గొంతు నొక్కేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు.వార్తలు సహేతుకంగా లేవని భావిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ప్రజాస్వామ్య పద్ధతి అని, ప్రభుత్వం ఆ మార్గాన్ని పక్కన పెట్టి అక్రమ కేసులు పెట్టి మీడియాపై దాడులు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల విలేకర్లు బందెల దయాకర్, బత్తులసాంబశివరావు, షేక్ సుబాని, ఎం. మస్తాన్, విదేల వాసు, కిషోర్, శివనాగిరెడ్డి, అభిరామ్ కృష్ణారెడ్డి, చిన్ని, రాజు, నారాయణ, రాంబాబు, సిహెచ్ కల్యాణ్, నాగరాజు, ఆనంద గుప్తా, దుర్గారావు, టి. శివనాగిరెడ్డి, జొన్న వెంకట్, చినబాబు, కనకరాజు, సబ్ ఎడిటర్లు యలమంద, వేణు, కృష్ణాజిల్లా సెకండ్ ఇన్చార్జి తంగెళ్లమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ పిపాసులకే నోబెల్!

వెనిజులాకు చెందిన మరియా కొరినా మచాడోకు ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వడం ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ (వర్ధమాన, పేద) దేశాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. లాటిన్ అమెరికాలో చాలామంది ఆమెను శాంతికి ప్రతీకగా కాకబీ సంఘర్షణ, అస్థిరత, సంక్లిష్టమైన గ్లోబల్ రాజకీయాలకు ప్రతినిధిగా చూస్తున్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడటాన్ని శాంతిని నెలకొల్పడంగా నోబెల్ కమిటీ పొరబడి ఆమెకు అత్యున్నత పురస్కారాన్ని ఇచ్చింది. ఒకప్పుడు జరిగిన ఇలాంటి పొరపాట్లే గతంలో నోబెల్ శాంతి పురస్కారం ప్రతిష్టను దెబ్బతీశాయి. వెనిజులాలో జరిగిన అత్యంత హింసాత్మక నిరసనల్లో ఒకటైన గ్వారింబాతో మచాడో రాజకీయ ప్రస్థానం ముడిపడి ఉన్నది. 2017లో జరిగిన ఈ అల్లర్లలో అనేక ప్రభుత్వ భవనాలు దగ్ధమయ్యాయి. పలువురు క్యూబా వైద్యులపై దాడులు జరిగాయి. స్థానికులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవించారు. ఒర్లాండో ఫిగ్వెరా అనే ఆఫ్రో-వెనిజులన్ యువకుడిని నిరసనకారులు అత్యంత దారుణంగా చంపారు. ఇది ప్రజాస్వామ్య పోరాటం కానే కాదు, ప్రతిఘటన పేరిట జరిగిన హింసాత్మక ఉద్యమం. దేశభక్తి పేరిట మచాడో, ఆమె అనుచరులు ఈ ఘటనను సమర్థించారు. ఇది ఆమె రాజకీయ దృక్పథానికి తార్కాణం. హింసను స్వేచ్ఛగా మలచడం మచాడో రాజకీయ తత్వానికి మూలం. చర్చలు, శాంతికి బదులుగా ఆమె హింసను ప్రోత్సహించారు. సామాజిక, జాతీయ స్వాతంత్ర్యం బలహీనపడటాన్ని మరుగునపడేసే స్వేచ్ఛ బల ప్రదర్శన ఇది. మచాడోకు నోబెల్ శాంతి పురస్కారం ఎందుకిచ్చారనేది ప్రపంచ రాజకీయాలను పరిశీలిస్తే చాలా స్పష్టంగా తెలుస్తుంది. వెనిజులాపై ట్రంప్ సర్కార్ విధించిన కఠిన ఆంక్షలను గతంలో ఆమె సమర్థించారు. ఆ ఆంక్షల మూలంగా వెనిజులాలో చాలామంది పేదలు తీవ్ర అవస్థలు పడ్డారు. దవాఖానలలో మందుల కొరత ఏర్పడింది. వలసవాదులను నిర్బంధించిన, లాటిన్ అమెరికా ప్రజల జీవితాలను దుర్భరం చేసిన వ్యక్తికి ఆమె మద్దతిచ్చారు. తద్వారా స్వేచ్ఛ పేరుతో అణచివేతను న్యాయబద్ధం చేసిన శక్తికి అండగా నిలబడ్డారు. మచాడోకు నోబెల్ కమిటీ బహుమతి ఇవ్వడమంటే.. దేశాల స్వతంత్రతను చిన్నచూపు చూడటం, బలప్రయోగంతో నియంత్రించడాన్ని శాంతి అని భావించే ఆలోచనలను అంగీకరించడమే. ఇలా చేయడం నోబెల్ కమిటీకి కొత్త కాదు. హెన్రీ కిసింజర్ మొదలుకొని బరాక్ ఒబామా వరకు యుద్ధం, ఆంక్షలు, విధ్వంసంతో సంబంధమున్న నేతలకే నోబెల్ శాంతి బహుమతి దక్కింది. వాస్తవంగా శాంతి కోసం పాటుపడిన వారికి కాకుండా శాంతి గురించి ప్రసంగాలు చేసి పురస్కారం పొందినవారి జాబితాలో ఇప్పుడు మచాడో కూడా చేరిపోయారు. శాంతి కోసం ఇతరులు నిజంగా చేసిన ప్రయత్నాల కంటే వీరి ప్రసంగాలనే శాంతికి కృషిగా చూస్తున్నారు. నోబెల్ శాంతి పురస్కారం ఇకపై శాంతి కోసం కృషిచేసిన వారిని గౌరవించేది ఎంతమాత్రం కాదు. తమ విధానాలను సమర్థించే, తమకు అనుకూలంగా వ్యవహరించే వారిని పాశ్చాత్య



దేశాలు గౌరవించుకునే వేదికగా అది మారిపోయింది. శిథిలాల కింద చిక్కుకున్న పిల్లలను రక్షించిన పాలస్తీనా వైద్యులు, అమెరికాలో బహిష్కరణకు గురైన తమ పిల్లల కోసం పోరాడుతున్న వెనిజులా తల్లులు, తమ భూముల కోసం పోరాటం చేస్తున్న గిరిజన మహిళలు తదితర నిజమైన శాంతియోధులకు అన్యాయం జరిగింది. వాస్తవానికి శాంతి కోసం పోరాడుతున్నది వీరు. కానీ, నోబెల్ కమిటీ మాత్రం వీరిని విస్మరిస్తున్నది. శాంతి అనేది ఆడంబర వేదికలపై పురుడుపోసుకోదు. శాంతి అంటే సమావేశాల్లో ప్రసంగం కాదు. అన్యాయపు రాజ్య శక్తికి వ్యతిరేకంగా నిలబడే సాధారణ పౌరుల నుంచి శాంతి పుడుతుంది. పేదరికంలోకి నెట్టడాన్ని ధిక్కరించే కార్మికులు, భూకబ్జాలకు వ్యతిరేకంగా పోరాడే రైతులు, దిగ్బంధం, ఆంక్షల సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ గాజాకు ఆహార పదార్థాలను తీసుకెళ్లిన సుమూద్ ఫ్లోటిల్లా వంటి బృందాలు అసలుసిసలు శాంతి దూతలు. స్వేచ్ఛ, న్యాయం, పరస్పర సహకారం మీద గ్లోబల్ సౌత్ కోరుకునే శాంతి ఆధారపడింది. అంతేతప్ప ఆంక్షలు, అణచివేతల మీద కాదు. సామ్రాజ్యాన్ని, హింసను ప్రోత్సహించేవారికి, దానినే సంస్కరణగా పిలిచేవారికి పురస్కారం ఇవ్వడం ద్వారా ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారం హాస్యాస్పదంగా మారిపోయింది. మచాడోకు శాంతి పురస్కారం ఇచ్చి శాంతి అనే మాటకు నోబెల్ కమిటీ తీరని అన్యాయం చేసింది. ఒకప్పుడు హెన్రీ కిసింజర్‌కి తప్పుడు ఆలోచనల ఆధారంగా నోబెల్ పురస్కారం ఇచ్చారు. ఇప్పుడు మచాడోకు కూడా అంతే. అందువల్లనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా తనకు నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఆంక్షల ద్వారా దేశాలను ఆకలితో అలమటించేలా చేయడమే దౌత్యమని, దేశాలను విచ్ఛిన్నం చేసే దిగ్బంధనాన్ని ప్రజాస్వామ్య ఒత్తిడిగా భావిస్తే, ఇరాన్ నుంచి వెనిజులా వరకూ అనేక దేశాలపై కఠిన ఆంక్షలు విధించి, వలస కుటుంబాలను చెల్లాచెదురు చేసిన ట్రంప్ నిజంగా నోబెల్‌కు అర్హుడే కదా! మచాడో లాగానే ట్రంప్ కూడా తన అధికారాన్ని బలప్రదర్శనగా, హింసను చర్చగా, క్రూరత్వాన్ని పురస్కారం గెలిచే చర్యగా మలిచారు. ఆంక్షలు, ఆకలి, మారణహోమం ద్వారా శాంతిని సృష్టించిన వారి ఉమ్మడి కృషిని గౌరవిస్తూ.. వచ్చే ఏడాది వారిద్దరికీ నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వవచ్చు. ఎందుకంటే, ఈ వక్రీకరణల ప్రపంచంలో ఇకపై యుద్ధాన్ని నిజంగా ఆపేవారు కాదు, యుద్ధాలను శాసించగల శక్తి ఉన్నవారే శాంతి పురస్కారాన్ని పొందుతారు.

# బతుకమ్మపై సర్కారు శీతకన్ను



సోయిలేని కాంగ్రెస్ పాలనలో బతుకమ్మ తీరు మారింది. స్వరాష్ట్ర ఉద్యమానికి నేపథ్యంలా నిలిచిన ప్రజల పండుగ అయిన బతుకమ్మకు ఆదరణ కరువై కళ తప్పుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో తిరుగుబాటు బావుటాలా ఎగిసిన బతుకమ్మ, కేసీఆర్ పాలనలో కీర్తి బావుటలా విలసిల్లిన బతుకమ్మ, కాంగ్రెస్ పుణ్యమా అని స్వరాష్ట్రంలో అనాదరణకు గురవుతున్నది. మార్పు పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు చిన్న గా చిహ్నాల మార్పుతో మొదలుపెట్టి ఏకంగా తెలంగాణ తల్లినే మార్చే శారు. అమ్మ చేతిలో బతుకమ్మను మాయం చేశారు. ఇవీ తెలంగాణ తల్లి పట్ల, ఆ తల్లి గుండెల్లో నెలకొన్న బతుకమ్మ పట్ల వారికున్న భక్తిశ్రద్ధలు. ఇప్పుడు బతుకమ్మపైనే శీతకన్ను వేసి ప్రజల సెంటిమెంటుతో ఆటాడుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో బతుకమ్మ కష్టాలు అన్నీఇన్నీ కావు. సంబురాలు జరిపేందుకు పంచాయతీలకు ఇచ్చే నిధులకు మొండిచేయి చూపింది సర్కారు. బతుకమ్మ అంటేనే గుర్తొచ్చే చీరల పంపిణీకి రెండో ఏడాదీ ఎగనామం పెట్టింది. 60 లక్షల మందికి ఒక్కొక్కరికి ఒకటి కాదు, రెండు ఇస్తాం.. 1.2 కోట్ల చీరలు వస్తున్నాయని ఊరించిన సర్కారు చివరకు ఒక్కటీ ఇవ్వకుండా చేతులెత్తేసింది. ఆడపడుచు ల ఆశలపై నీళ్లు గుమ్మరించింది. అటు కాంగ్రెస్ మార్కు కరెంటు కష్టాలతో సద్దుల బతుకమ్మకు కూడా సెల్‌ఫోన్ వెలుగులే దిక్కయ్యాయి. బతుకమ్మను రాష్ట్ర ఉత్సవంగా గుర్తించేందుకూ కాంగ్రెస్ సర్కారుకు మనసు రాలేదు. ప్రజల పండుగ అంటున్నారు మరి ప్రజలే జరుపుకోవాలి అన్నట్టుగా చేతులు ముడుచుకుని కూర్చున్నది. హైదరాబాద్‌లో ఘనంగా పండుగ జరుపుకొనే సంప్రదాయాన్ని అటకెక్కించింది. పండుగ సందర్భంగా గుర్తుంచుకునే గొప్ప కార్యక్రమం ఏదీ సర్కారు చేపట్టకపోవడం కొట్టొచ్చినట్టు కనిపించింది. నగర కూడళ్లలో కళావిహీనమైన రబ్బరు ట్యూబుల బతుకమ్మలు పేర్చి తన కళాపోషణను చాటుకున్నది. నగర వీధులను హోరెత్తించే బతుకమ్మను సరూర్‌నగర్ స్టేడియంలోకి నెట్టేసి ఇంతే సంగతులు అనిపించింది. ఓ వెయ్యిమంది అక్కడ బతుకమ్మ ఆడితే ఇదే ప్రపంచ రికార్డు అని టాంటాం వేసుకుంటున్నది. ఆ మాత్రానికే మురిసిపోతే ఎలా? హనుమకొండ వేయిస్తంభాల గుడి, పద్మాక్షి గుట్ట, కరీంనగర్ సర్కస్ గ్రౌండు, మానేరు తీరం, సిద్దిపేట కోమటిచెరువు గట్టున జరిగిన బతుకమ్మల్లో వేలాదిగా పాల్గొన్న బతుకమ్మల రికార్డు ఎక్కడికి పోవాలి? ఉద్యమకాలంలో, స్వరాష్ట్ర సాధన తర్వాత నెక్లెస్ రోడ్డును అలంకరించిన బతుకమ్మ ఏమైపోవాలి? పండుగ గురించి సర్కారు పెద్దలు, పాలకపక్షీయులు చేసిన వ్యాఖ్యలు కొన్ని గందరగోళానికి దారితీస్తే మరికొందరు ఒక్కొక్కరు ఒక్కో రకం పేర్లతో నవ్వు తెప్పించారు. ఒకరు ఇది గిరిజనుల పండుగ అని సరికొత్త భాష్యం చెప్పారు. మరొకరు జానపద నృత్యమని రాగాలు తీశారు. అసలు బతుకమ్మ ఆత్మను మాత్రం కాంగ్రెస్ సర్కారు పట్టుకోలేదు, ఆ మాటకు వస్తే పట్టించుకోలేదు. 'జై తెలంగాణ' అనేందుకు నోరు రాని ముఖ్యమంత్రి, 'సజ్జల' బతుకమ్మకు, సద్దుల బతుకమ్మకు తేడా తెలియని మంత్రుల పరిపాలనలో బతుకమ్మ ఆగమాగం కాక ఏమవుతుంది? తల్లి తెలంగాణ నగలు వలిచినోళ్లు బతుకమ్మను నిరాదరణకు గురిచేయడంలో ఆశ్చర్యం ఏముంది? అందుకే బతుకమ్మ వేదికలు సర్కారు వ్యతిరేక నినాదాలతో ప్రతిధ్వనించాయి.

# రాత్రిపూట ఈ లక్షణాలు కనిపిస్తే యమడేంజర్.. మీ కిడ్నీలను కాపాడుకోండి..




శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి.. ఇది శరీరం నుండి మలినాలను తొలగించడానికి పనిచేస్తుంది. కిడ్నీలు లేకుండా శరీరం పనిచేయడం కష్టం. కిడ్నీ వైఫల్యానికి ముందే, మన శరీరం సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. రాత్రి నిద్రపోతున్నప్పుడు కనిపించే ఈ లక్షణాలను విస్మరించకూడదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ొరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. కిడ్నీలు శరీరం నుంచి మలినాలను తొలగించడానికి పనిచేస్తాయి.. మూత్రపిండాలు లేకుండా, శరీరం పనిచేయడం కష్టం. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయి.. అందుకే మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం అవసరం. మూత్రపిండాల వైఫల్యానికి ముందే, మన శరీరం సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. అయితే.. కిడ్నీ వ్యాధులకు సంబంధించి రాత్రిపూట కొన్ని సంకేతాలు కనిపిస్తాయని.. వాటిని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయొద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మూత్రపిండాల దెబ్బతిన్నప్పుడు.. రాత్రి వేళ కనిపించే లక్షణాలేంటో తెలుసుకోండి..**

రాత్రిపూట తరచూ మూత్ర విసర్జన: మూత్ర విసర్జన శరీరం సాధారణ పని.. కానీ రాత్రిపూట అధికంగా మూత్ర విసర్జన చేయడం మూత్రపిండాల వైఫల్యానికి సంకేతం. మూత్రపిండాలలో ఏదైనా సమస్య మొదట మూత్రం ఏర్పడటాన్ని ప్రభావితం చేస్తుంది. మీరు నిద్రలో కూడా మూత్ర విసర్జన చేస్తుంటే.. ఈ లక్షణాన్ని విస్మరించవద్దు. అధికంగా చెమటలు: వేసవిలో అందరికీ చెమటలు పడతాయి, కానీ రాత్రిపూట అధిక చెమటలు పట్టడం మూత్రపిండాల వైఫల్యానికి హెచ్చరిక సంకేతం కావచ్చు. దీనివల్ల శరీరంలో క్రియాటినిన్ స్థాయిలు పెరుగుతాయి.. తీవ్రమైన రక్తపోటు: అధిక రక్తపోటు మూత్రపిండాలు దెబ్బతిన్నాయనడానికి సంకేతం కావచ్చు. మూత్రపిండాలలో లోపం ఉన్నప్పుడు, అవి క్రియేటినిన్‌ను ఫిల్టర్ చేయలేవు, అటువంటి పరిస్థితిలో, క్రియేటినిన్ రక్త నాళాలలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది రక్త నాళాలను విస్తరిస్తుంది.. అంతేకాకుండా.. ఇది రక్త ప్రసరణను ప్రభావితం చేసి.. రక్తపోటును పెంచుతుంది. వాంతులు వికారం: వాంతులు కూడా మూత్రపిండాల వైఫల్యానికి సంకేతం. రాత్రి భోజనం తర్వాత మీరు తరచుగా వాంతులు చేసుకుంటే లేదా వికారం అనిపిస్తే, అది మూత్రపిండాలు దెబ్బతిన్నాయనడానికి సంకేతం. అటువంటి లక్షణాలను విస్మరించడం ప్రమాదకరం. పాదాల నొప్పి: ఎటువంటి కారణం లేకుండా మీ పాదాలలో నొప్పి ఉంటే, అది సాధారణం కాదు. శరీరంలో క్రియాటినిన్ స్థాయి పెరిగినప్పుడు, పాదాల నొప్పి సమస్య తలెత్తుతుంది. ఎందుకంటే పాదాలలో క్రియాటినిన్ పెరిగిన మొత్తం పేరుకుపోతుంది. కావున ఈ లక్షణాలను అస్సలు విస్మరించవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీకు ఏమైనా సమస్యలుంటే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి చికిత్స పొందండి..

# వామ్మో ఈ పువ్వులో ఉన్న రహస్యం తెలిస్తే అస్సలు వదలరు..! ఇది నిజం



ఈ మసాలా చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. ఈ మసాలా నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్టార్ సోంపును సాంప్రదాయకంగా దగ్గు, జలుబు, ఉబ్బసం వంటి శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. స్టార్ పువ్వు రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల పుష్కల పోషకాలు ఉంటాయి. శరీరానికి మేలు చేస్తాయి. స్టార్ అనైజ్ డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.. ఈ భారతీయ మసాలా దినుసు ఆరోగ్య ప్రయోజనాలు మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. స్టార్ సోంపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అపానవాయువు, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. స్టార్ సోంపును సాంప్రదాయకంగా దగ్గు, జలుబు, ఉబ్బసం వంటి శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. స్టార్ పువ్వు రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల పుష్కల పోషకాలు ఉంటాయి. శరీరానికి మేలు చేస్తాయి. స్టార్ అనైజ్ డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.. స్టార్ సోంపులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. ఈ మసాలా బాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. స్టార్ సోంపులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి బ్యాక్టీరియా, వైరస్‌లను తొలగించడంలో సహాయపడతాయి. ఇందులో యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. అంటే ఇది ముఖ్యంగా జలుబు, రొంప సమస్యలకు మంచి ఔషధం అని చెప్పాలి. దీంతో సహజసిద్ధంగా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. ఈ మసాలా చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా మార్చడంలో సహాయపడుతుంది. ఈ మసాలా నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ మసాలా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్టార్ అనైజ్ షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెరగనివ్వకుండా కాపాడుతుంది. షుగర్ బాధితుల్లో మెటబాలిజం రేటు పెంచుతుంది. స్టార్ అనైజ్ షుగర్ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలను హఠాత్తుగా పెరగనివ్వకుండా కాపాడుతుంది. షుగర్ బాధితుల్లో మెటబాలిజం రేటు పెంచుతుంది.

# బువ్వ



'నమస్తే తెలంగాణ-ముల్కనూరు సాహితీపీఠం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2025'లో ప్రత్యేక బహుమతి రూ.5 వేలు పొందిన కథ. కుమారస్వామికి నిద్ర పట్టలేదు. పదేపదే వైకుంఠప్ప అన్న మాటలే గుర్తుకొస్తున్నాయి. అతను పడే వేదనలో అర్థముంది. కడుపునిండా తిని, కంటి నిండా నిద్రపోయే వాళ్లకు ఈ విధమైన ఆలోచనలు ఉండవు. వైకుంఠప్ప పనికి వచ్చినా రాకపోయినా.. అతను లేవనెత్తిన అంశమైతే తీసివేయదగ్గది కాదు. పనోడు చెప్పినా, మనోడు చెప్పినా.. హితకరమైనదైతే వినాలి, ఆచరించాలి. కొందరు మహానుభావులతోపాటు ప్రకృతిలో ఉన్న చెట్టూ-చేమ, పురుగూ-పుట్రల్ని చూసి మనిషి తనను తాను చాలా మార్చుకున్నాడు. రాత్రి పన్నెండు గంటలు దాటింది. తాగునీళ్ల కోసం అటుగా వచ్చిన కుమారస్వామి కొడుకు మిథున్.. అమ్మానాన్నల గదిలో ఇంకా లైటు వెలుగుతుండటం చూసి, చిన్న అనుమానంతో..

**"అమ్మా.. నాన్నా!" అంటూ తలుపు తట్టాడు. కుమారస్వామి భార్య రేణుకకు అప్పుడప్పుడే నిద్ర పట్టింది. తలుపు కొడుతున్న చప్పుడు వినబడేసరికి లేవబోయింది.**

**"నేను వెళ్తాలే.. నువ్వు పడుకో" అని శ్రీమతిని వారించిన కుమారస్వామి, వెళ్లి తలుపు తీశాడు. ఎదురుగా మిథున్ నిలబడి ఉన్నాడు.**

**"ఏంటి నాన్నా! రోజూ పది గంటలలోపే నిద్రపోయేవారు. ఇంతవరకు మేలుకున్నారేంటి? ఏమైనా హెల్త్ ప్రాబ్లమా!" అన్నాడు.**

**"అదేం లేదు చిన్నా! పట్టించుకుంటే పెద్దది, చూడనట్టు వదిలేస్తే చిన్న సమస్య. కానీ విలువైనది" అన్నాడు కుమారస్వామి.**

**"వావ్ ఇంట్రెస్టింగ్! ఏమిటది?" తెలుసుకోవాలన్న ఉత్సుకతతో అడిగాడు మిథున్.**

"ఇప్పటికిప్పుడు తొలగిపోయేది కాదులేరా. బాగా పొద్దుపోయింది. రేపు పొద్దున్నే చెప్తాను. అయినా.. నువ్వింకా నిద్ర పోలేదా" అన్నాడు కొడుకుని. "కెనడాలో ఉన్న సాయికిరణ్ చాన్నాళ్ల తర్వాత ఫోన్ చేశాడు నాన్నా. వాడితో మాట్లాడుతుంటే ఇంతసేపయింది. సరే నాన్నా.. నేను వెళ్తాను. గుడ్ నైట్!" అంటూ తన గదివైపు వెళ్లాడు మిథున్. మిథున్ బెంగళూరులో పేరుగాంచిన ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. ఉద్యోగంలో చేరి రెండేళ్లు అయింది. దూర ప్రాంతాల్లో జాబ్ ఆఫర్స్ వచ్చినా వెళ్లలేదు. భవిష్యత్తులో విదేశాలకు వెళ్లే ఆలోచన అస్సలు లేదు. జీతం తక్కువైనా సొంత ఊరికి దగ్గరగా ఉంటున్నాడు. అమ్మానాన్నలంటే అతనికి పిచ్చి ప్రేమ. ఉన్న ఏకైక సంతానంపై రెండు ప్రాణాలు పెట్టుకున్న కొండంత ప్రేమకు ప్రతిరూపం మిథున్. కొడుకు ఒక్కవారం ఇంటికి రాకపోయినా విలవిల్లాడుతారు కుమారస్వామి-రేణుక. సాధారణంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నవారు వారానికి ఐదు రోజులు కంప్యూటర్ ముందు కష్టపడి.. వారాంతంలో పూర్తిగా రెస్ట్ తీసుకొంటుంటారు. లేకుంటే మనసుకు ఆహ్లాదం కలిగించే ప్రకృతి యాత్రలు చేస్తుంటారు. మిథున్ అలా కాదు. కొంచెం డిఫరెంట్‌గా ఆలోచిస్తాడు. మంచి సబ్జెక్టు దొరికితే ఫ్రెండ్స్‌తో కలిసి వాటికి తగ్గ లొకేషన్స్ వెతుక్కుని సందేశాత్మకమైన షార్ట్ ఫిలిమ్స్ తీస్తుంటాడు. నేషనల్ లెవెల్లో కొన్నిటికి అవార్డ్స్ కూడా వచ్చాయి. ఒకరకంగా పని రాక్షసుడు అనవచ్చు. ఈసారి వారాంతంతోపాటు సోమవారం పండగసెలవు రావడంతో ఇంటికి వచ్చాడు. కుమారస్వామి ఉదయం ఆరుగంటలకు వాకింగ్‌కు వెళ్తాడు. చాలా ఏళ్లుగా అది అతని దిన చర్య. మిథున్ ఇంట్లోనే ఎక్సర్‌సైజ్ చేస్తాడు. లేదా తన షెడ్యూల్‌ను బట్టి బయటికి వెళ్తాడు. ఆరోజు తండ్రి వెంట వాకింగ్‌కు వెళ్లాలనుకుని ముందే రెడీ అయి కూర్చున్నాడు.

**వాళ్ల నాన్న రాగానే..**

**"నేనూ మీతో వస్తా నాన్నా" అన్నాడు.**

**"ఎప్పుడూ రానిది ఇప్పుడేమిట్రా! ఓకే!" అన్నాడు మిథున్ వీపు తడుతూ.**

"నాన్నా.. మీరు రోజూ వెళ్లే జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌కు కాకుండా చెరువు కట్టవైపు వెళ్దాం. చాలా కాలమైంది అటువైపు వెళ్లి" అన్నాడు.

కొడుకుతో కలిసి వాకింగ్ చేస్తుంటే.. ఆరోజు ఎందుకో కొత్తగా ఉంది కుమారస్వామికి. తండ్రితో కలిసి నడుస్తున్నందుకు మిథున్ కూడా అదే అనుభూతికి లోనవుతున్నాడు. ఇద్దరూ చెరువుకట్టను సమీపించారు. చెరువులో మట్టితోడి రెండు ట్రాక్టర్లలో వేస్తున్న నలుగురు కూలీలు తప్ప.. నరసంచారం ఏదీ లేదక్కడ. రకరకాల చెట్లున్న కొండ వైపునుంచి వస్తున్న చల్లటి గాలి, జంట గుట్టల మధ్య లేస్తున్న సూర్యుని వెచ్చటి కిరణాలతో మనసును పులకింపజేసే వాతావరణం ఉందక్కడ. "ఇప్పుడు చెప్పండి నాన్నా! రాత్రి మీ నిద్రలేమికి కారణం ఏంటి?" అన్నాడు మిథున్.. శిథిలావస్థలో ఉన్న తూమువైపు చూస్తూ. "చిన్నా! కర్నాటక సరిహద్దులో ఉన్న ఈ ఊరు.. చుట్టుపక్కల ఇరవై గ్రామాలకు మండల కేంద్రంగా ఉన్నా, పెద్దగా ఎదుగూబొదుగు లేకుండా నిలిచిపోయింది. ఇప్పుడు మన క్లాత్ షోరూమ్‌కు ఎదురుగా మొన్నటిదాకా ఒకపెద్ద వేపచెట్టు ఉండేది. దానికింద మా నాన్న రెండు కుక్కి మంచాలు వేసుకొని బట్టల వ్యాపారం చేసేవాడు. ఆయన దగ్గరే నేను వ్యాపారానికి సంబంధించిన కొన్ని కిటుకులు నేర్చుకున్నాను. మా నాన్న ఉన్నట్లే నేను మన షోరూం ఉన్న స్థలం కొన్నాను. ఆయన చనిపోయిన పదేళ్లదాకా నాకు షాపు కట్టడానికి కావలసిన డబ్బు సమకూరలేదు. వ్యాపారం అంత మందకొడిగా సాగేది. షోరూం కట్టిన ఐదేళ్ల తర్వాత కొంత సొమ్ము మిగిలొచ్చింది. ఎవరో అవసరానికి అగ్గువగా అమ్ముతున్నారని తెలిసి ఊరి బయట ఎకరం స్థలంకొన్నాను. బెంగళూరు నగరం దగ్గర ఉన్న పుణ్యమేమో! ఈ నాలుగైదేళ్లుగా చుట్టుపక్కల చిన్నాపెద్దా ఫ్యాక్టరీలు పడుతుండటం వల్ల.. ఈ ప్రాంతం అభివృద్ధిలో కదలిక మొదలైంది. జనసంచారం బాగా పెరిగింది. రోడ్ల వెడల్పులో భాగంగా మన షాపు ఎదురుగా ఉన్న వేపచెట్టును కొట్టేశారు. అప్పుడు మా నాన్న ఇంకోసారి చనిపోయిన బాధ కలిగినా.. 'ఇప్పుడు బట్టల వ్యాపారం బాగా సాగుతోంది. అభివృద్ధి ఊపందుకుంది కదా!' అని సంతోషించాను. ఈ ఊర్లో శుభకార్యాలు చేయడానికి అనువైన ఫంక్షన్ హాలు ఒకటీ లేదు. కోట లోపల రెండు హాళ్లు ఉన్నా.. అవి ఇప్పుడు చాలా పాతబడ్డాయి. ఎక్కువమంది అతిథులు వస్తే అకామిడేషన్, పార్కింగ్ సౌకర్యం కూడా లేదు. అందరూ దూర ప్రాంతాల్లోని మండపాలను బుక్ చేసుకొని వెళుతున్నారు. అందుకే ఊరి బయట ఉన్న మన ఎకరా స్థలంలో కల్యాణ మండపం కట్టాలని నిశ్చయించుకున్నాను. తర్వాత పనులు ఎలా చకచకా జరిగాయో, మన నియోజకవర్గ ఎమ్మెల్యే గారి చేతులమీదుగా ఎలా ప్రారంభోత్సవం జరిగిందో, ఆ మరుసటి రోజునుంచే మన మండపం ఎలా ప్రజాదరణకు నోచుకుందో నీకు తెలుసు. కల్యాణమండపం అంటే మాటలా.. వంటవాళ్లు, డెకరేషన్ చేసేవాళ్లు, శుభకార్యాలు జరిగినప్పుడు పని చేసేవాళ్లు అందుబాటులో ఉండాలి. అవన్నీ సమకూర్చుకోగలిగాను గానీ రెగ్యులర్‌గా మండపం దగ్గర ఉంటూ పనిచేసే వాళ్లను వెతుక్కోలేక పోయాను. ఈ విషయం మనకు రోజూ పాలు పోసే బసంపల్లి రాంరెడ్డికి చెప్పాను. అతను వైకుంఠప్ప-నారాయణమ్మ అనే అరవై ఏళ్లు పైబడిన దంపతుల్ని పిలుచుకొని.. మన షాపు దగ్గరికి వచ్చి పరిచయం చేశాడు. 'అన్నా! నాకు బుద్ధొచ్చినప్పటి నుంచి గమనిస్తున్నాను. వీళ్లు మా ఊరి పొలాల్లో దినకూలీలుగా పనిచేస్తూ జీవనం గడుపుతున్నారు. పాపం పిల్లోళ్లు పుట్టలేదు. ఒకరికి ఒకరు.. వాళ్లే పిల్లోళ్లు. మా ఊరు పొలాలు తప్ప బయట ప్రపంచం వీళ్లకు అంతగా తెలీదు. కూలీకి పిలిచిన యజమాని చేనులో ఉన్నా లేకున్నా శ్రద్ధగా పనిచేస్తారు. ఊర్లో వీళ్లకు ఆస్తి పాస్తులు ఏమీ లేవు. ఉంటున్న గుడిసె కూడా కూలిపోయే స్థితిలో ఉంది. మా ఊరి వాళ్లకు ఇప్పటి నుంచీ వీళ్లు లేని లోటైతే పూడ్చలేనిదే. అయితే గాలికి, ఎండకి కొట్టుకొని ఎన్నాళ్లని పనిచేస్తారు. ముసలి ముప్పున అయినా నీడ పాటున **ఉంటారని ఒప్పించి తీసుకొచ్చాను' అన్నాడు.**

నేను వాళ్లకు మండపం పక్కన కట్టిన రెండు గదుల ఇంటిని చూపించి అందులో ఉండమని చెప్పాను. వాళ్లు నిత్యం చేయాల్సిన పనులు వరుసగా చెప్పి.. 'ఇద్దరికీ కలిపి నెలకు పదివేలు జీతం ఇస్తాను. ఫంక్షన్లు చేసుకునే వాళ్లుకూడా అంతో ఇంతో ఇచ్చిపోతారు. ఇంకా ఏమైనా అవసరమైతే మొహమాటం లేకుండా నన్ను అడగండి' అని చెప్పాను. కొత్త కల్యాణ మండపం సకల సౌకర్యాలతో ఆకర్షణీయంగా ఉంది. ముహూర్తాలు లేనిరోజులు మినహా.. నెలలో ఇరవై రోజులు మండపం సందడిగా ఉంటోంది. వైకుంఠప్ప దంపతులు సొంత ఇంటిలా మండపాన్ని చూసుకుంటున్నారు. ఇట్లా ఒక నెల దినాలు గడిచాయి. ముప్పై ఒకటో దినం వైకుంఠప్ప వచ్చి మండపం తాళం చెవులు నా చేతిలో పెట్టి, కారణం చెప్పకుండా.. 'మేము ఇక్కడ ఉండలేము సారూ..' అని జీతం కూడా అడక్కుండా భార్యను పిలుచుకొని వాళ్ల ఊరికి వెళ్లిపోయాడు. నాకు ఏమీ పాలు పోలేదు. లోపం నాలో అయితేలేదు. మరెక్కడుంది? అసలేమి జరిగింది? ఏదైనా కనుక్కోవాలని రాంరెడ్డిని వెంటపెట్టుకొని వైకుంఠప్ప ఇంటికి పోయాను.

**అప్పుడు వైకుంఠప్ప అన్న మాటలే నన్ను రాత్రి నిద్రకు దూరం చేశాయి"..**

**ఆసక్తికరంగా సాగుతున్న కుమారస్వామి మాటలు అక్కడ ఆగిపోయాయి.**

**వాకింగ్ చేస్తున్న అతను ఒక చెట్టు కింద నిలబడిపోయాడు.**

**"ఏమైంది నాన్నా. ఏం మాటలవి?" నిలబడి ఉన్నచోట పైనుంచి పండుటాకులు రాలుతుండగా అడిగాడు మిథున్.**

**మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు కుమారస్వామి..**

"నేను మీపై నమ్మకంతో ఏదో ఈ వయసులో మీకు సులకాగ ఉండే పని కల్పిద్దామని ఈ పూరిగుడిసెకు దూరంగా మంచి ఇల్లు ఇప్పించి పని చూపిస్తే.. ఏంది వైకుంఠప్పా! నాకు చెడ్డ పేరువచ్చేలా ఇట్లా చేస్తిరి మీరు" విచారంగా అన్నాడు రాంరెడ్డి.

**"అయ్యా! మీరు దయ చూపించినదైతే నిజమే! మీ రుణం తీర్చుకోలేనిదే! కానీ, మాకు అక్కడ ఉండటానికి మనసొప్పడం లేదు"..**

లోలోన నలుగుతున్నట్లుగా అన్నాడు వైకుంఠప్ప. "ఏమి వైకుంఠప్పా! ఒంటరిగా ఏమైనా ఉండమన్నామా! ఆలుమగలు ఇద్దరూ కలిసేకదా ఆడన ఉన్నారు. అడవిలో ఏమైనా ఇడిచిపెట్టినామా!? మనుషుల మధ్యనే కదా ఉండమన్నాము. ఏమీ తోచకపోతే ఊర్లోకి కూడా అట్లా పోయి సినిమానో గినిమానో చూసిరావచ్చు కదా! ఈ ఊర్లో మీకు ఏమి ఆస్తులు ఉన్నాయని బెంగపెట్టుకుని ఎనక్కి వచ్చినారు? ఆ ఏరియాలో దెయ్యాలు ఏమైనా కనిపించినాయా? ల్యాక ఎవరైనా బెదిరించినారా?" కాస్త దురుసుగానే అన్నాడు రాంరెడ్డి. "మా బాధ అది కాదయ్యా! ఈ నెల దినాల్లో శానా ఫంక్షన్లు జరిగినాయి. మాకు మూడు పూటలా తిండి గడిచింది. అంతో ఇంతో దుడ్లు కూడా ఇచ్చినారు. లోటు చేశారని లొట్టకూతలు కూయకూడదు. ఈ ముసలి ప్రాణాలకు దెయ్యాలు, మనుసులతో యా భయమూ లేదు. మేము గాదిరాకు, బలుసాకు తినిపించిన కరువు కాలం నుంచీ ఈ భూమిపైన ఉంటాన్నాము. సంగటి కడికి దిక్కులేక కావుకావుమని కాకుల్లా అరిచినాము. బువ్వ లేనప్పుడు బావినీళ్లు తాగి బోర్లా పడుకున్నాం. నీళు లేక ఎండిన చెరువుల్ని చూసినాము. చేన్లనూ చూసినాము. ఇప్పుడేదో కాలం మారిపోయి కూలికి పోయినా, పోకపోయినా.. గవుర్నమెంటు స్టోరు బియ్యం వొనగూడి ఉపాసమైతే ఉంటలేము"..

**వైకుంఠప్ప ఏదో విడమరిచి చెబుతున్నాడని, కుమారస్వామి, రాంరెడ్డి ఇద్దరూ చెవులొగ్గి వింటున్నారు.**

"నీకు తెలీదా రాంరెడ్డీ! ఒక ధాన్యం గింజ పండించడానికి కూలీలు ఎంత కష్టపడతారో! రైతులు ఎన్ని నిద్రలేని రాత్రులు గడుపుతారో! ఎన్ని గాయాలు తగిలించుకుని ప్రాణాలు అడ్డుగా పెడతారో! ఒగొగ గింజా ఏకమైతేనే కదప్పా పిడస బువ్వ అయ్యేది. బువ్వంటే ఎంత అపురూపం. బువ్వే కదా.. మనుసుల ప్రాణాలు నిలిపేది. బువ్వనే కదా మనం పూజించాల్సింది. పదిమందికీ పెట్టి సంతృప్తి పడేది. అట్లాంటి బువ్వను ఏందయ్యా.. ఆ మండపంలో పెళ్లిళ్లకి పేరంటాలకి వొచ్చిన సుట్టాలు, పట్టాలు ఏందో కాలితో తన్నినట్లు అట్లా వృథా చేస్తాన్నారు? అంతంత బువ్వ పెట్టించుకోవడం యాలనో, పారేయడం యాలనో! అదేమీ కడుపుమంటో! పెట్టినోడు నాశనమై పోనీ అన్నట్లు ఉంటాంది వాళ్ల వాలకం. పాడు కడుపు ఒక పూట తిన్నా ఉంటుంది. తినకున్నా తట్టుకుంటుంది. ఒకపక్క 'బీపీ ఉంది. సుగరు వ్యాధి ఉంది' అంటుంటారు. ఇంకోపక్క ప్లేటు నిండుగా బువ్వ పెట్టించుకుని పారేస్తుంటారు. ఒకపూట కడుపు నింపడానికి కార్యాలు చేసేవాళ్లు అన్నన్ని రకాల తిండి పదార్థాలు పెట్టడం అవసరమా చెప్పు! పల్లెల్లో అయితే తట్టల్లో మిగిలింది కుడితికి పోస్తే జీవాలు తిని తాగుతాయి. యక్కడా మెతుకు పక్కకి పోదు. ఎవరూ తినకుండా నేలపాలు చేసేది ఏందయ్యా!? దీనివల్ల డబ్బులు పెట్టినోడు బాగు పడినట్లనా, పారేసినోడు బాగుపడినట్లనా?"..

**మనసులోని బాధ మాటల ద్వారా బహిర్గతమవుతున్నా.. ఇంకా దేన్నో భరిస్తున్నట్టు చెప్పాడు వైకుంఠప్ప.**

**వైకుంఠప్ప ఆవేదనలో అర్థం ఉంది. కుమారస్వామి ఆలోచనలో పడ్డాడు.**

"పెద్ద మండపాల్లో శుభకార్యాలు చేస్తున్నారంటేనే.. వాళ్లు రవంత కలిగినోల్లని తెలుసుకోవాల! నీ జీతం నువ్వు తీసుకొని గమ్మనుండల! అంతేగానీ వాళ్లు ఏమి తింటేనేమి? ఏమి పారేస్తేనేమి? ఐటమ్లు తగ్గిస్తే.. 'పీనాసి నాకొడుకు ఏమీ పెట్టలేదు' అంటారు. దండిగా ఆకు నిండా నింపితే.. 'వానికేం తక్కువ! పెట్టనీలే' అంటారు. దేనికని ఓర్చుకునేది. పూర్వానికి పెద్దవాళ్లు చెప్పినారుకదా.. పెట్టి, పోసి గొప్పవాళ్లు అనిపించుకోలేమని! అయినా తప్పదుకదా.. పడితీరల కాలానికి తగ్గట్టు మారిపోవాల!" అన్నాడు రాంరెడ్డి.. వైకుంఠప్పతో. "మేము ఏందైనా ఓర్చుకుంటాము గానీ.. బువ్వ పారేస్తే సహించలేమయ్యా! అందుకే ఆ బిల్డింగులో కన్నా మా గుడిసెనే బాగుందని వచ్చేసినాము". ఎత మాటలకు.. ఎ"ఓర్నీ! మీరెక్కడి తెల్లబట్ట మనుసులయ్యా!" అనే ఒక్కమాట అని, నాలుక తడారిపోయినట్టు ఊరుకున్నాడు రాంరెడ్డి. కుమారస్వామికి తలసుడిలో వెంట్రుకలు గిర్రునతిరిగినాయి.

**"ఇంకేమీ మాట్లాడొద్దు! రాంరెడ్డీ పోదాం పదా!?" అని అక్కడినుంచి వచ్చేసినారు.**

"మనం నాగరికలమని చెప్పుకొంటున్నాం గానీ.. అసలైన నాగరికం వాళ్లను చూసే నేర్చుకోవాలి. నాకు కళ్లలో నీళ్లు తిరిగినాయి. వాళ్లు ఎలాగూ రారు. బలవంతం బాధ్యత ముందు పనిచేయదు. అయితే సమస్యమాత్రం పరిష్కారం కావాల!" అంటున్న కుమారస్వామి.. తండ్రి మాటలు వింటున్న మిథున్ కళ్లలోనూ నీళ్లు తిరిగాయి.

**అనుకోకుండా కడుపుని అరచేత్తో తడిమి చూసుకున్నాడు.**

ఇంటికి పోయి స్నానం చేసి అమ్మ పెట్టిన టిఫిన్ తింటున్నప్పుడు కూడా వైకుంఠప్ప మాటలే గుర్తుకొస్తున్నాయి మిథున్‌కు. ఎప్పుడూ ఎంతో కొంత ఆహారం ప్లేట్లో వదిలేసే అలవాటున్న అతను.. ఈరోజు కొంచమే వడ్డించుకుని పూర్తిగా తినేశాడు. వాళ్ల అమ్మ ఆశ్చర్యంగా చూసింది. కుమారస్వామి ఇది గమనించాడు.

**మిథున్ ఆదివారం రాత్రి బయలుదేరి బెంగళూరులోని ఆఫీసుకు వెళ్లాలి. కానీ వారం రోజులు సెలవు పెట్టినాడు.**

**"సెలవు ఎందుకు పెట్టావురా!?" అని నాన్న అడిగితే.. తర్వాత చెప్తానన్నాడు.**

**ఎక్కడికో వెళ్తున్నాడు వస్తున్నాడు.**

ఐదు రోజుల తర్వాత పది నిమిషాల నిడివి గల ఒక వీడియోతో కుమారస్వామి ముందునిలిచాడు మిథున్. దాన్ని చూస్తున్నంత సేపూ వైకుంఠప్పే కనిపించాడు కుమార స్వామికి. ప్రపంచంలో ఎంతోమంది ఒక్కపూట ఆహారం దొరక్క అలమటిస్తున్నారు. బువ్వ కోసమే చాలా సంసారాలు తట్ట బుట్ట నెత్తినెత్తుకొని వందల మైళ్లు వలసబోతున్నాయి. కానీ తావలో కావలి కాస్తున్నాయి. ధాన్యం పండించడానికి రైతులు, రైతు కూలీలు రేయింబవళ్లు వాతావరణ మార్పులకు తట్టుకుంటూ ఎలా కష్టపడతారో.. హృదయ విదారకంగా వివరణాత్మకంగా ఉందా వీడియోలో. చివర్లో.. 'మండపంలో మిగిలిన ఆహారం వృద్ధాశ్రమాలకు, అనాథాశ్రమాలకు పంపిస్తాం! దయచేసి ఆహారం వృథా చేయకండి' అనే విన్నపాన్ని జతచేశారు.

"నాన్నా! దీన్ని మన కల్యాణమండపం డైనింగ్ హాల్‌లో అందరికీకనిపించేలా ప్రొజెక్టర్ ద్వారా టిఫిన్లు, భోజన సమయాల్లో ప్రసారం చేద్దాం. దీన్ని చూశాక కూడా మారనివాళ్లను మూరు?లని కచ్చితంగా చెప్పొచ్చు. మార్పు వస్తుందనే ఆశిద్దాం. దీనికి ఏర్పాట్లు చేస్తాను. అలాగే నీటి ప్రాముఖ్యతను తెలిపే ఫ్లెక్సీలను అవసరమైన చోట ఏర్పాటు చేద్దాం. భోజనాలు వడ్డించే వారికి కూడా మితంగా వడ్డించమని గుర్తుచేసే బాధ్యత కూడా మనమే తీసుకుందాం. దీనివల్ల అటు వినియోగదారులకూ మేలు చేసినట్లు అవుతుంది. మన మండపం పట్ల సదభిప్రాయం కూడా కలుగుతుంది" అన్నాడు మిథున్.

**కొడుకును మనసారా అభినందించాడు కుమారస్వామి.**

బసంపల్లి సర్పంచ్ కూతురు కృష్ణవేణి పెళ్లి.. కుమారస్వామి కల్యాణమండపంలో జరపడానికి తలపెట్టినారు. పెండ్లికి ట్రాక్టర్లో కూర్చుని వైకుంఠప్ప భార్యా సమేతంగా వచ్చినాడు. డైనింగ్ హాల్‌లో ప్రసారం అవుతున్న వీడియోను చూశాడు. భోజనాలు చేస్తున్న జనాలు ఇప్పుడు చాలా ఆకుల్లో మెతుకు మిగల్చడంలేదు. సర్వం సద్వినియోగం అవుతోంది.

కుమారస్వామిని కలిసిన వైకుంఠప్ప..

"శానా మంచి పని చేశారయ్యా! ఇదే నేను కోరుకున్నది" అన్నాడు.

"అంతా నీచలవే వైకుంఠప్పా! మొత్తానికి భూమిపైన ఉండాల్సిన వాడివే. ఇప్పటికైనా ఇక్కడ ఉండటానికి మీరు ఒప్పుకొంటారా" అన్నాడు కుమారస్వామి. "సంతోషంగా ఉంటామయ్యా!".. చేతులెత్తి నమస్కరిస్తూ చెప్పాడు వైకుంఠప్ప..

# ఈ చిత్రంలో దాగిన 9 జంతువులు కనిపెడితే మీ చూపు డేగ చూపే.. 90 శాతం మంది ఫెయిల్



మన దృష్టికి, మెదడుకు పని కల్పించే ఆప్టికల్ ఇల్యూషన్లు, బ్రెయిన్ టీజర్లు తరచుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటి పజిల్స్ పరిష్కరించడం కష్టమే అయినప్పటికీ.. ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో ఆనందం భిన్నంగా ఉంటుంది. ఇప్పుడు చాలా కష్టమైన ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం ఒకటి వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఎన్ని జంతువులు ఉన్నాయో మీరు గుర్తించాలి. కొంతమందికి గమ్మత్తైన పజిల్స్ ను పరిష్కరించడంలో అమితమైన ఆసక్తి.. వాటిని చూస్తూ.. జవాబుని తెలుసుకునే ప్రయత్నంలో ఎంత సమయం గడిచిపోయిందో కూడా తెలియదు. చాలా మంది ఇలాంటి ఆప్టికల్ ఇల్యూషన్ పజిల్స్‌ను పరిష్కరించడానికి ఆసక్తి చూపుతారు. అయితే కొన్ని చిత్రాలను చూసిన వెంటనే సమాధానం కనుగొనడం కష్టం కావచ్చు. భ్రమలో చిక్కుకున్న సమాధానం కోసం ఎన్నిసార్లు ప్రయత్నించినా, సరైన సమాధానం దొరకదు. ఇప్పుడు కూడా ఇలాంటి గమ్మత్తైన ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో దాగి ఉన్న తొమ్మిది జంతువులను కనిపెట్టాలనే సవాలు ఇవ్వబడింది. మీరు ఈ పజిల్‌ను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటే ఒక్కసారి చిత్రాన్ని పరిశీలన శక్తితో చూడండి.

**ఈ చిత్రంలో ఏముంది?**

X U²Ô @IntersstingSTEM ద్వారా షేర్ చేయబడిన ఈ ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం పరిశీలన నైపుణ్యానికి పరీక్ష. ఈ చిత్రం "ఇది ఒక క్లాసిక్ బ్రెయిన్ టీజర్. మీరు ఎన్ని జంతువులను చూస్తున్నారో సమాధానం చెప్పండి అనే శీర్షికతో షేర్ చేశారు. ఈ చిత్రాన్ని చూసి అందులో ఎన్ని జంతువులు ఉన్నాయో చెప్పుకొండి చూద్దాం." ఈ చిత్రంలోని జంతువులూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. దీంతో పజిల్‌ను మరింత క్లిష్టతరం చేస్తుంది. దృష్టిని చిత్రంపై కేంద్రీకరించి సరైన సమాధానాన్ని ఊహించడానికి ప్రయత్నించండి. అయితే ఈ పజిల్‌ను పరిష్కరించడానికి సమయ పరిమితి లేదు.

# హీరోయిన్‌తో మాట్లాడకూడదని కండిషన్ పెట్టారు!





విమానం హైజాక్ నేపథ్యంలో సోనమ్ కపూర్ ప్రధాన పాత్రలో నటించిన నీర్జా (2016) సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే గాక ఉత్తమ హిందీ చలనచిత్రంగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఈ సినిమా నిజ జీవిత థ్రిల్లర్ కథ. రామ్ మాధ్వానీ దర్శకత్వం వహించారు. ఈ హిస్టారికల్ డ్రామాలో జిమ్ సర్భ్ హైజాకర్‌గా నటించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అతడు చెప్పిన కొన్ని సంగతులు ఆసక్తిని రేకెత్తించాయి. ముఖ్యంగా సినిమా చిత్రీకరణ సమయంలో చిత్రకథానాయిక సోనమ్ కపూర్ తో మాట్లాడేందుకు తనకు అనుమతి లేదని జిమ్ సర్భ్ చెప్పాడు. సెట్ లో ఒకరికొకరు మాట్లాడుకోవద్దని దర్శకుడు కండీషన్ పెట్టాడు. దానికి కారణం హైజాకింగ్ పరిస్థితిలో సీరియస్‌నెస్ ఎలివేట్ కావాలనేది అతడి ఆలోచన.

విమానం హైజాక్ అయ్యాక హైజాకర్లు మాత్రమే వారిలో వారు మాట్లాడుకోగలరు. విమాన సిబ్బంది మాత్రం వారిలో వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోగలరు. ఇది సీరియస్ షూటింగ్. దర్శకుడు ప్రాక్టికల్ గా ఆలోచించాడని జిమ్ సర్భ్ అన్నారు. దర్శకుడు రామ్ ఇలాంటి కథాంశాన్ని ధైర్యంగా ఎంచుకోవడమే గాక, సినిమా తీసే కళకు అంకితమై పని చేసాడని జిమ్ సర్భ్ ప్రశంసించాడు. ఇలాంటి సీరియస్ సెటప్ ఉన్న వేరే ఏదైనా చేయాలని ఆశిస్తున్నాను అని కూడా చెప్పాడు. దానికి లొంగిపోయి పని చేయాలి. అది ఎక్కడికి తీసుకెళుతుందో తెలీదు...అని నీర్జా అనుభవాన్ని గుర్తు చేసుకున్నాడు. అలాగే నిర్జా పోస్టర్ ని కూడా ఎంతో క్రియేటివ్ గా మలిచారని జిమ్ సర్భ్ ప్రశంసించారు.

ఈ పోస్టర్ లో సోనమ్ ని పాయింట్ బ్లాంక్ లో గన్ గురి పెట్టి మరో చెయ్యి కనిపిస్తుంది. అది తన చేతిలా అనిపించదని జిమ్ సర్భ్ గుర్తు చేసుకున్నాడు. ఎంత సీరియస్ మేకింగ్.. అతడు ఆ పద్ధతిని అనుసరించా లనుకున్నాడు. రామ్ మనందరినీ పిచ్చివాళ్లను చేయాలనుకున్నాడు అని అన్నాడు. నీర్జ 1986 విమానం హైజాక్ ఆధారంగా రూపొందించబడిన బయోపిక్. పాకిస్తాన్- కరాచీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైజాక్ కి గురైన పాన్ ఆమ్ విమానంలోని ప్రయాణీకులను, సిబ్బందిని కాపాడటానికి తన ప్రాణాలను త్యాగం చేసిన భారతీయ విమాన ప్రయాణీకురాలు నీర్జా భానోత్ ధైర్య సాహసాల కథను తెరపై ఆవిష్కరించారు. నిర్జా భానోత్ 23వ పుట్టినరోజుకు రెండు రోజుల ముందు జరిగిన ఉదంతం ఇది. ఈ చిత్రంలో సోనమ్ కపూర్ ప్రధాన పాత్ర పోషించింది. ఇందులో శేఖర్ రావ్జియాని, షబానా అజ్మీ, యోగేంద్ర టికు, కవి శాస్త్రి తదితరులు నటించారు.

# డిమాండ్ వల్లే అమ్మడికి అవకాశాలు లేవా..?



సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ ఆ సినిమా సక్సెస్ అవ్వడమే కాదు ఆమెకు కెరీర్ లో ఒక మంచి జోష్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత హిందీలో కూడా మృణాల్ కి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ఇక తెలుగులో కూడా సీతారామం సీతామహాలక్ష్మి గా ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. ఆఫ్టర్ సీతారామం నానితో హాయ్ నాన్న సినిమా చేసి అది కూడా హిట్ సాధించింది మృణాల్. నానితో మృణాల్ చేసిన హాయ్ నాన్న ఎమోషనల్ ఎంటర్టైనర్ గా వచ్చింది. సినిమాలో మ్యూజిక్ కూడా ప్రేక్షకులకు బాగా ఎక్కేసింది. వచ్చీరాగానే రెండు హిట్ సినిమాలు చేసిన మృణాల్ ని తెలుగు ఆడియన్స్ స్టార్ క్రేజ్ ఇచ్చేస్తారు అనుకున్నారు. ఐతే థర్డ్ అటెంప్ట్ గా అమ్మడు విజయ్ దేవరకొండతో ది ఫ్యామిలీ స్టార్ సినిమా చేసింది. ఆ సినిమాలో తన పోర్షన్ వరకు మెప్పించినా ఓవరాల్ గా సినిమా వర్క్ అవుట్ అవ్వకపోవడంతో ఫ్లాప్ అయ్యింది. రెండు హిట్లు పడ్డాక పాపులర్ అయిన మృణాల్ మొదటి ఫ్లాప్ కి షాక్ అయ్యింది. అయితే ఆ తర్వాత ఛాన్స్ లు కూడా రావట్లేదు. మరోపక్క హిందీలో ఇప్పుడు వరుస సినిమాలతో బిజీ అవుతుంది మృణాల్ ఠాకూర్. ఒకేసారి తెలుగు ఆఫర్, హిందీ ఆఫర్ వస్తే హిందీనే పిక్ చేసుకుంటుందట మృణాల్ ఠాకూర్. అంతేకాదు తెలుగులో రెమ్యునరేషన్ ఇంకా ఎక్కువ కావాలని డిమాండ్ చేస్తుందని కూడా చెబుతున్నారు. ఐతే బాలీవుడ్ లో మృణాల్ ఆల్రెడీ క్రేజ్ కొనసాగిస్తుంది కాబట్టి అక్కడ భారీగానే పారితోషికం అందుకుంటుందని తెలుస్తుంది.

మరి నిజంగానే మృణాల్ టాలీవుడ్ సినిమాలను రెమ్యునరేషన్ కోసమే కాదంటుందా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఓ పక్క తన గ్లామర్ తో ఫోటో షూట్స్ చేస్తూ ఫాలోవర్స్ కి పిచ్చెక్కేలా చేస్తున్న మృణాల్ తెర మీద చేసే పాత్రల్లో తన అభినయంతో ఆకట్టుకుంటుంది. మృణాల్ తో కంప్లీట్ గా ఒక రొమాంటిక్ రోల్ చేయిస్తే బెటర్ అని ఆడియన్స్ కోరుతున్నారు. మరి అలాంటి సినిమా ఎవరితో పడుతుంది అన్నది చూడాలి. మృణాల్ ఠాకూర్ మాత్రం తెలుగులో ఎలాంటి అవకాశం వచ్చినా తాను ఎప్పుడూ రెడీ అనేస్తుంది. ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. అవి ఏంటన్నది త్వరలో తెలుస్తుంది.



# అనసూయ.. నడముతో వయ్యారాల సెగ



అనసూయ.. నడముతో వయ్యారాల సెగ అనసూయ భరద్వాజ్.. ఎలాంటి డ్రెస్ లో కనిపించినా కూడా తనదైన గ్లామర్ తో సరికొత్తగా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో నాన్ స్టాప్ గా వైరల్ అవుతున్నాయి. పింక్ కలర్, మల్టీ కలర్ లెహంగా-చోళీ ధరించి అనసూయ చేసిన ఈ ఫోటో షూట్ ఫ్యాన్స్‌ని పూర్తిగా ఆకట్టుకుంటోంది. బోల్డ్ అటిట్యూడ్, క్యూట్ ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అంతా కలసి ఈ ఫోటోలు స్పెషల్ గా నిలుస్తున్నాయి. రంగురంగుల దుస్తులు, పర్ఫెక్ట్ స్టైలింగ్ తో అనసూయ ఈ సారి మరీ అందంగా కనిపిస్తోంది. ఈ ఫోటోల్లో అనసూయ వేసిన మల్టీ కలర్ లెహంగా దుస్తులు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. పైన వేసిన చోళీ పైన చిన్న చిన్న అద్దాలు, కట్లు వేస్తూ డిజైన్ చేసిన పద్ధతి, చీరని ఎగుర వేసిన ఫోటో పాజ్ అంతా చూసేవారికి ఒక కళాత్మక దృశ్యం లా కనిపిస్తోంది. ఈ లుక్‌లో అనసూయ స్టైల్, కాన్ఫిడెన్స్ రెండూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ ఫోటోలు చూసి కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. 'అనసూయ గారూ.. మీరు వెన్నెలకంటే అందంగా ఉన్నారు', 'ఒక్క చూపుతో గుండెల్లో తుఫాను' అంటూ ఫ్యాన్స్ రియాక్షన్లు వెల్లువెత్తుతున్నాయి. అనసూయ ఈ మధ్యకాలంలో తన లుక్‌లతో, ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో ఎక్కువగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, యాంకరింగ్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు తెచ్చుకుంది. 'జబర్దస్త్' షోతో స్టార్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అనసూయ, ఆ తర్వాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' వంటి బిగ్ స్క్రీన్ ప్రాజెక్ట్‌లలో తన నటనతో కితాబు అందుకుంది. పుష్ప సినిమాలోని దాక్షాయిణి పాత్ర అయితే ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. తాజాగా అనసూయ వెబ్ సిరీస్‌లలోనూ బిజీ అవుతోంది. అలాగే అన సూ య మరికొన్ని ప్రాజెక్ట్స్‌లో నటిస్తోంది. అలాగే ఒక నటిగా మాత్రమే కాకుండా యాంకర్, మోడల్, వెబ్ సిరీస్ ఆర్టిస్ట్ ఇలా విభిన్న వేదికల్లో తనదైన ముద్ర వేసుకుంటూ వెళ్తోంది.

# రాజు గారికి కలిసి వచ్చేలా ఇవానా సక్సెస్ ..!



ఒక సినిమా సక్సెస్ అయితే ఆ సినిమాకు పనిచేసిన వారందరికీ మంచి జోష్ ఇస్తుంది. అంతేకాదు ఆ హిట్ వల్ల నెక్స్ట్ త్వరగా అవకాశాలు వస్తాయి. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాలకు ఇంకాస్త బజ్ పెరుగుతుంది. ఐతే లేటెస్ట్ గా ఒక సినిమా హిట్ తో అగ్ర నిర్మాత దిల్ రాజుకి కూడా కలిసి వచ్చేలా ఉంది. ఇంతకీ అసలు ఇక్కడ మ్యాటర్ ఏంటంటే తమిళ్ లో సక్సెస్ అయిన లవ్ టుడే సినిమాను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేశాడు దిల్ రాజు. ఆ సినిమా యూత్ ఆడియన్స్ కి విపరీతంగా నచ్చేసింది. తెలుగులో కూడా సినిమా హిట్ అయ్యింది. ప్రదీప్ రంగనాథ్, ఇవానా జంటగా నటించిన లవ్ టుడే తెలుగులో కూడా సక్సెస్ అవ్వడంతో వెంటనే దిల్ రాజు ఇవానాని తన నెక్స్ట్ సినిమా లో తీసుకున్నారు. తన ఇంటి వారసుడు ఆశిష్ హీరోగా తెరకెక్కిస్తున్న సెల్ఫిష్ సినిమాలో ఇవానా హీరోయిన్ గా నటించింది. విశాల్ కాశి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా డిఫరెంట్ కథతో రాబోతుందని తెలుస్తుంది. సినిమా నిర్మాణంలో సుకుమార్ రైటింగ్స్ కూడా భాగం అవుతున్నాడు. ఈ సినిమా ఎప్పుడో రిలీజ్ అవ్వాల్సి ఉన్నా ఆశిష్ తో లవ్ మీ అనే సినిమా తీసి దాన్ని ముందు రిలీజ్ చేశారు. ఐతే సెల్ఫిష్ అవుట్ పుట్ పై దిల్ రాజు అంత సాటిస్ఫైడ్ గా లేరని అందుకే సినిమా రిలీజ్ ఆపారని తెలుస్తుంది. ఐతే లేటెస్ట్ గా ఇవానా శ్రీవిష్ణుతో సింగిల్ సినిమా చేసింది. ఆ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్తుంది. లవ్ టుడే డబ్బింగ్ సినిమా తో ఇవానా తెలుగు సక్సెస్ అందుకోగా స్ట్రైట్ గా సింగిల్ తో కూడా హిట్ అందుకుంది. సో ఇవానా హిట్ మేనియా కచ్చితంగా సెల్ఫిష్ సినిమాకు కలిసి వస్తుందని చెప్పొచ్చు. అందుకే సెల్ఫిష్ సినిమాపై దిల్ రాజు ఫోకస్ చేస్తున్నారని తెలుస్తుంది. ఆశిష్ ఈమధ్యనే మరో సినిమా మొదలు పెట్టాడు. దిల్ రాజు, శిరీష్ లు ఎలాగైనా ఆశిష్ ని హీరోగా నిలబెట్టాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. సెల్ఫిష్ నుంచి రిలీజైన సాంగ్ కూడా బాగానే క్లిక్ అయ్యింది.ఇవానా లక్ సెల్ఫిష్ టీం కు కలిసి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# మిస్ వరల్డ్: వేదికపైకి తొలుత మిస్ అర్జెంటీనా.. చివరన?

ఓవైపు భారత - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు. మరోవైపు కాల్పుల విరమణకు సంబంధించిన కీలక ప్రకటన వెలువడిన వేళలోనే.. హైదరాబాద్ మహానగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా సాగింది. ముందుగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం మొదలు కావటమే కాదు.. ముందే ప్లాన్ చేసిన 150 నిమిషాల్లో ( రెండున్నర గంటలు) కార్యక్రమం ముగిసింది. మొత్తం 109 దేశాలకు చెందిన సుందరీమణులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఖండాల వారీగా అందగత్తెలను ఆహ్వానిం చారు. మొత్తం నాలుగు ఖండాలుగా చేసి.. ఆయా ఖండాల్లోని దేశాల వారీగా మిస్ బ్యూటీల్ని వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ క్రమంలో తనను తాను పరిచయం చేసుకునే అవకాశం మొదట మిస్ అర్జెంటీనాకు దక్కింది. ఖండాల వారీగా ప్రదర్శన నిర్వహిం చగా..

కరీబియన్ లాటిన్ అమెరికా దేశాలకు చెందిన పోటీదారుల పరిచయంతో ప్రదర్శన మొదలైంది. ఇందులో మొదట మిస్ అర్జెంటీనాకు దక్కగా.. చివరన మిస్ మెనిజువెలా మెరిశారు. రెండో విడతలో ఆఫ్రికన్ దేశాల సుందరీమణులు వేదిక మీదకు వచ్చారు. మొత్తం 22 మంది మిస్ బ్యూటీలు ఆఫ్రికా ఖండం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత యూరోప్.. చివరన ఆసియా ఖండానికి చెందిన మిస్ బ్యూటీలు వేదిక మీదకు వచ్చారు. యూరోప్ నుంచి 32 దేశాల బ్యూటీలు రాగా.. ఆసియా ఖండం నుంచి 22 దేశాలకు చెందిన అందగత్తెలు ప్రాతినిధ్యం వహించారు. ఆఫ్రికా ఖండంలోని దేశాల నుంచి ప్రాతినిధ్యం వహించిన సుందరీమణుల్లో తొలుత మిస్ అంగోలాకు అవకాశం లభించగా.. చివరన జింబాబ్వే దేశానికి చెందిన పోటీదారు వేదిక మీదకు వచ్చారు. చివరి టీంగా ఆసియా ఖండంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేదిక మీదకు వచ్చారు. ముఖ్యంగా మిస్ ఇండియా వరల్డ్ నందినీ గుప్తా స్టేడియం మీదకు వచ్చినప్పుడు స్టేడియం ప్రాంగణం మొత్తం చప్పట్లు.. ఈలలు.. కేరింతలతో మార్మోగింది. గోకులంలో గోపిక వస్త్రధారణతో నందినీ గుప్తా వచ్చారు. వేషధారణకు తగ్గట్లు తన పరిచయంలో భాగంగా ఆమె కవ్వంతో వెన్న చిలికే అభినయంతో వచ్చారు. నేపాల్ కు చెందిన మిస్ నేపాల్ వరల్డ్ గులాబీ డిజైన్.. అదే రంగు జాకెట్ తో తెలుపు రంగు చీరకట్టుతో వచ్చారు.

థాయిలాండ్ కు చెందిన మిస్ బ్యూటీ కూడా చీరకట్టుతో హాజర య్యారు. ఆసియా ఖండం నుంచి ప్రాతినిధ్యం వహించే సుందీమరణుల్లో చివరన మిస్ వియత్నాం వచ్చారు. మిగిలిన వారికి భిన్నంగా మిస్ ఆస్ట్రేలియా మాత్రం కౌబాయ్ గెటప్ లో వచ్చి మిగిలిన బారికి భిన్నంగా నిలిచారు. నంబర్ 2 మిస్ ఇండియా పరిచయ కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. నిజానికి భారత - పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కార్యక్రమానికి హాజరు కాకూడదని భావించారు. అనూ హ్యంగా కాల్పుల విరమణ ఒప్పందం వివ రాలు రావటంతో ఆయన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్ పర్సన్ జూలియా మోర్లే.. ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టీనా పిస్కోవాలు తమను తాము ముఖ్యమంత్రి రేవంత్ ను పరిచయం చేసుకొని కరచాలనం చేశారు. ఈ ఇద్దరితో కలిసి ప్రపంచ సుందరి 72వ ఎడిషన్ పోటీలు ప్రారంభ మైనట్లుగా సీఎం రేవంత్ ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఆహుతులు.. పోటీదారుల కరతాళ ధ్వనులతో స్టేడియం మార్మోగింది.

పరిచయ కార్యక్రమం ముగిసిన తర్వాత పోటీదారులు అంతా స్టేడియంలోకి వారి వారి జాతీయ జెండాలను చేతపట్టుకొని ఊపుతూ వచ్చారు. చివరగా పతాకాన్ని చేతబూని మిస్ ఇండియా వరల్డ్ నందినీ గుప్తా వేదిక మీదకు వచ్చారు. అప్పుడు స్టేడియంలోని ప్రేక్షకులు లేచి నిలబడి కరతాళ ధ్వనులతో స్వాగతం పలకటం అందరిని ఆకర్షించింది. ప్రపంచ శాంతిని కాంక్షించే మిస్ వరల్డ్ గీతాన్ని అలపించారు. భారత దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో అసమాన ప్రదర్శన చాటిన సైనికులకు వందనం సమర్పిస్తున్నట్లుగా వ్యాఖ్యత ప్రకటించటంతో జైహింద్ నినాదాలతో స్టేడియం మర్మోగింది.

